www.prajadarbar.net

31 YEARS

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 232 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | THURSDAY, 04 DECEMBER 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

# తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

- రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఇన్విటేషన్
- భట్టితో కలసి ఆహ్వానించిన సిఎం రేవంత్
- దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**
దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-బెంగళూరు-చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగాణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్యక్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండిపడ్డారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పినట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్ళు మూడు కోట్ల మంది ఉన్నారని? పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని అని పోలుస్తూ తాను వ్యాఖ్యానించానని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంపిసిసి సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీని కోరాను.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని తెలిపాం..

మిగతా 2లో





# భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

- భూ భారతిని సమగ్రంగా తయారు చేశాం
- ప్రజలు మెచ్చే విధంగా భూభారతి చట్టం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**
భూదార్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపర మైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని తెలిపారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భూదార్ కార్డులు సిద్ధం చేశామని.. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అందజేస్తామని చెప్పుకొచ్చారు. రెండో విడతలో 373 నక్షలేని గ్రామాల్లో సర్వే చేస్తామని..ఎన్నికల తర్వాత భూదార్ కార్డులు అందజేస్తామని తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో కేసీఆర్ హయాంలో తీసుకువచ్చిన ధరణిని బంగాళా ఖాతంలో వేశామని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలో ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామన్నారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధంగా ఉన్నాయన్నారు. భూభారతి చట్టంతో రైతులందరికీ మేలు జరుగుతుందన్నారు. ధరణిని బీఆర్ఎస్ సర్కార్ విదేశీ సంస్థకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ పవర్లోకి వచ్చాక భూ భారతిని కేంద్ర సంస్థకు అప్పగించామన్నారు. భయంకరమైన ధరణి వెబ్ సైట్ ను బంగాళాఖాతంలో పడేశామన్నారు. స్థానిక ఎన్నికల తర్వాత నక్షల్లేని గ్రామాల్లో సర్వేలు చేసి భూధార్ కార్డులిస్తామని తెలిపారు. ధరణి వెబ్ సైట్ తో బీఆర్ఎస్ రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చిందన్నారు.ప్రజలు మెచ్చే భూ భారతి చట్టాన్నితమ ప్రభుత్వంలో తీసుకువచ్చామని పేర్కొన్నారు.

▶▶| తరువాయి 2లో..

# రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు**



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**
క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు. ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు.

# త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ

- ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసాం
- హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేసేది లేదు
- తెలంగాణ ఉద్యమ జ్వాలలకు కరీంనగర్ కేంద్రం
- ఎట్టి పరిస్థితుల్లోనూ గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఏమయ్యిందో చూశాం
- రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
- సమర్థులనే సర్పంచ్‌లుగా ఎన్నుకోండి
- హుస్నాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



**సిద్దిపేట, ప్రజాదర్బార్ :**
రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.ఇచ్చిన హామీ మేరకు త్వరలో మరో 40వేల ఉద్యోగాల భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60వేల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రజాపాలన రెండున్నరేళ్ల పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం అన్నారు. పనిచేసే వాడిని, మంచోడిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వీలైనంత వరకు సర్పంచ్ లను ఏకగ్రీవం చేసుకోవాలని సూచించారు. పొంకనాలు కొట్టే వాడిని సర్పంచ్ గా ఎన్నుకోవద్దని చెప్పారు. ఎడ్యుకేషన్,ఇరిగేషన్ పై మా ప్రభుత్వం దృష్టి పెట్టింది. నెహ్రూ స్ఫూర్తితోనే మేం ముందుకెళ్తున్నాం. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయ్యింది. ఆనాడు ఎస్ఆర్ఎస్పీని నెహ్రూ కడితే ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఆనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే దేశానికి సేవలు

▶▶| తరువాయి 2లో..

# ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం

**విద్యార్థుల అందోళన కనువిప్పు కావాలి**
**సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు**





**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**
మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపంగి నూనె అన్నట్లుగా రేవంత్ పాలన తీరు ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓయూ లా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వేయి కోట్లు ఇస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి గారు.. కనీసం విద్యార్థులకు ఒక పూట మంచి భోజనం పెట్టలేక పోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో గొడ్డుకారం, గురుకులాల్లో పురుగుల అన్నం, ఇప్పుడు యూనివర్సిటీల్లో పాడైపోయిన భోజనం.. ఇదేనా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సాధించిన ఘనత అని నిలదీశారు. అడుగడుగునా యూనివర్సిటీ పర్యవేక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ

▶▶| తరువాయి 2లో..

# గుండెపోటుతో ఎస్సై మృతి

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**
హైదరాబాద్‌లో విషాద ఘటన చోటు చేసుకుంది. విధుల్లో ఉన్న ఎస్సై గుండెపోటుతో కుప్పకూలడం తీవ్ర విషాదాన్ని నింపింది. మంగళవారం అర్ధరాత్రి ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై సంజయ్ సావంత్(58) మృతి చెందాడు. సోమవారం రాత్రి నైట్ డ్యూటీలో భాగంగా పోలీస్ స్టేషన్ బ్యారక్ లో ఉన్న సమయంలో.. మంగళవారం తెల్లవారుజామున ఒక్కసారిగా కుప్పకూలాడు. విధుల్లో ఉన్న ఇతర కానిస్టేబుల్స్ వెంటనే ఎస్సైని సమీపంలోని కామినేని ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు డిక్లేర్ చేశారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులకు తోటి పోలీసులు సమాచారం అందించారు.ఎస్సై సంజయ్ గత రెండేళ్లుగా ఎల్బీనగర్ పీఎస్ లో పనిచేస్తున్నారు. 1989లో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన సంజయ్.. ఈ మధ్యే ఎస్సైగా ప్రమోట్ అయ్యి విధులు నిర్వహిస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఎస్సై మృతితో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.

## రాహుల్‌ను విమర్శించే స్థాయి కెటిఆర్‌కు లేదు

మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి 2

# పవన్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకం

**తెలంగాణకు ఏనాడూ మద్దతు ఇవ్వని పవన్**
**మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత**



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్రంగా స్పందించారు. ఎల్బీనగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ఆమె, పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ బిడ్డలు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేసిన కవిత, పవన్ కళ్యాణ్ మాత్రం ఆనాటి నుంచి ఇనాటి వరకు తెలంగాణకు వ్యతిరేకంగానే ఉన్నారని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ నాయకుల దిష్టి కళ్లతో కోనసీమ పాడైందని అనడంపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఏనాడూ దిష్టి పెట్టలేదు. కోనసీమ మాదిరిగా తెలంగాణ కావాలనుకున్నాం. తెలంగాణ బిడ్డల మనసు చాలా గొప్పది, మేము పెద్దగా ఆలోచిస్తాం అని ఆమె అన్నారు. తమ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అవుతున్నా, ఎప్పుడు కూడా జై తెలంగాణ, జై ఆంధ్రా అనే తాము కోరుకున్నామని, తెలంగాణ ఎంత బాగుందో ఆంధ్రా కూడా అంతే బాగుండాలని ఆకాంక్షించామని ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇవ్వాలని నేను పార్లమెంట్‌లో కూడా మాట్లాడాను. పక్కోడు బాగుంటే మా కళ్లు మండవు. పక్కోనిది గుంజుకోవాలనుకునే వాళ్లం కాదు. మేము బాగుండాలని కోరుకుంటాం కానీ, పక్కోడు చెడిపోవాలని అనుకోం. అలా అనుకొని ఉంటే తెలంగాణ

▶▶| తరువాయి 2లో..

# ఈనెల 10న నాగర్ కర్నూలులో ఉచిత కంటి చికిత్స శిబిరం



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 (ప్రజా దర్బార్)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా ఆందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యం లో రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డు లో గల శోభ ఆప్టికల్ లో ఈ నెల 10న బుధవారం నాడు ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించిఅవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి, ఎనుగొండ, మహబూబ్ నగర్‌కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు, ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్,లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కు 9440454284, 8106333324 నెంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

# తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి

## విశ్వబ్రాహ్మణ సంఘం ఘనంగా నివాళులు



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 (ప్రజా దర్బార్)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంతా చారి అని, తెలంగాణ నవ నిర్మాణంలో అమరవీరులత్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాగర్ కర్నూల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు, తెలంగాణ మలిదశ ఉద్యమం తొలి అమరవీరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతినిపురస్కరించుకొని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురువక్తలుమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా శ్రీకాంతాచారి చూపిన చౌరవ ఉద్యమ స్ఫూర్తి పలువురికిస్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జరుగుతున్నఅడ్డంకులను ఉద్యమకారుడిగా గుర్తించిన శ్రీకాంత్ ఆచారి ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనకు బలిదానం చేసిఅమరుడు అయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో శ్రీకాంతాచారి చిరస్థాయిగా నిలిచిపోతాడు అన్నారు.రాష్ట్ర సాధనలో శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాణ పోరాటానికి దిశా నిర్దేశంగా మారి ఎందరో ఉద్యమకారులను ముందుకు తీసుకు వెళ్లే విధంగాబాట పడిందన్నారు. శ్రీకాంతాచారిని స్ఫూర్తిగా తీసుకొని యువత ఉద్యమంలో భాగస్వాములు కావడం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ప్రతాప్ చారి,పాండు చారి,జెపి చారి, మన్యం చారి, అరవింద్ చారి, కేశవా చారి, ప్రసాద్ చారి, సుగుణా చారి, వీర సత్యం చారి, కపిలవాయి గోపి చారి ,శ్రీను చారి, వేణు చారి, నరేందర్ చారి, రాజు చారి, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నామినేషన్లు పరిశీలించిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ : దీక్ష రైనా



**వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ డిసెంబర్ 3**

సింగరేణి మండలం లోని గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్లు సందర్భంగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిల్లా పరిషత్ అధికారి దీక్ష రైనా బుధవారం ఎన్నికల నామినేషన్ ను పరిశీలించారు. సింగరేణి గ్రామపంచాయతీ భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ, సీతారాంపురం గ్రామపంచాయతీ, కోమట్ల గూడెం గ్రామపంచాయతీలను సందర్శించి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారు లతో నామినేషన్ ప్రక్రియ ఎలా జరుగుతుంది. వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,కారేపల్లి ఎస్సై గోపి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ సర్పంచులకు మంత్రి సన్మానం



**ములుగు,డిసెంబర్ 03 (ప్రజాదర్బార్):**

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గ్రామాభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులను రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సన్మానించారు. వెంకటాపూర్ మండలం అడవి రంగాపూర్ (నారాయణపూర్)గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దొంతరబోయిన లక్ష్మీ,ములుగు మండలం అంకన్నగూడెం గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికయిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొట్టెం రాజు లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడతో గ్రామాల అభివృద్ధి మరింత సాధ్యమవుతుందని మంత్రి సీతక్క వారికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు చెన్నోజు,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను,ములుగు ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపాదనలకే పరిమితమైన.. ట్రెక్కింగ్ స్పాట్

## సర్వేలతో కాలయాపన

## ఆరేళ్లు దాటిన ముందుకు పడని అడుగులు



**మంగపేట, డిసెంబర్ 02 (ప్రజాదర్బార్):**

ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల కొండలకు ఆనుకుని ఉన్న రమణక్కపేట సమీపంలో గల గడీల గుట్ట ప్రాంతాన్ని ట్రెక్కింగ్ స్పాటుగా చేయాలని ఆరున్నర ఏళ్ల క్రితం తెలంగాణ టూరిజం శాఖ ప్రతిపాదనలు వేసినా ఆచరణలో నేటికీ ఒక్క అడుగు కూడా పడలేదు. దీంతో గడీల కోటను టేకింగ్ స్పాట్ గా మార్చడం కేవలం ప్రతిపాదనలకే పరిమితమైంది. 2019 సంవత్సరం మే 31 తేదీన తెలంగాణ టూరిజం డి ఈ రామకృష్ణ ఏ కో టూరిజం జిల్లా కోఆర్డినేటర్ కల్యాణపు సుమన్ ఆధ్వర్యంలో అప్పటి టూరిజం ఏఈ రుస్వీత్, ఏకో క్లబ్ భూపాల్ పల్లి జిల్లా కార్యదర్శి ఎండి సాజిద్, ఏకో క్లబ్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్,వన ప్రేమికుడు, భూపాల్ పల్లి జిల్లా అవార్డు గ్రహీత సయ్యద్ రహీం పాష తదితర టూరిజం శాఖ అధికారులు ఏకో క్లబ్ వలంటీర్లు స్థానిక ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బేస్ క్యాంప్ సిబ్బంది తో కలిసి రమణక్కపేట శివారులోని గడిల గుట్టపై టూరిజం ఆఫీసర్లు సమిష్టిగా సమిష్టిగా ట్రెక్కింగ్ నిర్వహించారు.గడిల గుట్టపై ఉన్న పూరాతన రాతి గోడను ఆదిమానవుల సమాధులను పరిశీలించారు. గడిల గుట్ట వద్ద ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చు అనే విషయాలను పరిశీలించారు.రమణమక్క పేట గడీల గుట్ట సమీపంలోని ఎర్రమ్మ గుట్ట దగ్గర పార్కింగ్ కోసం గడీల గుట్ట పైకి వెళ్లే పర్యాటకులు దారి తప్పిపోకుండా ఉండేందుకు తోవలో అక్కడక్కడ మార్గ మధ్యలో సూచికలు ఎంట్రెన్స్ దగ్గర ఆర్చి తదితర అంశాల కోసం పరిశీలన చేశారు. ప్రకృతి ప్రేమికులు పర్యాటకులు వస్తున్న క్రమంలో వారి సౌకర్యార్థం తగిన వసతులు ట్రెక్కింగ్ రూట్ వాచింగ్ టవర్ వంటి విషయాలపై జిల్లా ఆఫీసర్ల సలహాలు, సూచనలు సేకరించి టూరిజం శాఖ రాష్ట్ర ఎండికి నివేదిక ఇస్తామని గడిల గుట్ట పరిశీలనకు వచ్చిన సమయంలో తెలంగాణ టూరిజం శాఖ డి రామకృష్ణ ఏకో టూరిజం జిల్లా కోఆర్డినేటర్ సుమన్ అప్పుడే అక్కడ తెలిపారు. అయితే టూరిజం శాఖ ఆఫీసర్లు ఏకో క్లబ్ వలంటీర్లు గడీల గుట్టను సందర్శించి గడీల గుట్టను ట్రెక్కింగ్ స్పాట్ గా మార్చడం కోసం ప్రతిపాదనలు పంపిస్తామని ఏళు గడుస్తున్నా నేటి వరకు కార్యాచరణ అమలు కాలేదు. దీంతో గడిల గుట్టను ట్రెకింగ్ స్పాట్ గా ఏర్పాటు చేస్తామన్న విషయం ప్రతిపాదనలకే పరిమితమైంది. ఇప్పటికైనా గడీల గుట్టను ట్రెకింగ్ స్పాట్ గా మార్చాలని స్థానికులు ప్రకృతి ప్రేమికులు పర్యాటకులు కోరుతున్నారు.

**ట్రెకింగ్ స్పాట్ ఏర్పాట్లలో జాప్యం తగదు:**

కొడవలి రఘు. టిడిపి సీనియర్ నాయకుడు – చుంచుపల్లి స్థానికుడు

రమణక్కపేట వద్ద ఉన్న గడియల గుట్టను ట్రెకింగ్ స్పాట్ గా మార్చడం కోసం టూరిజం శాఖ ప్రతిపాదనలు చేసి ఆరున్నర ఏళ్ళు గడుస్తుంది. గడిల గుట్టను ట్రెక్కింగ్ స్పాట్ గా మార్చడంలో టూరిజం శాఖ జాప్యం చేయడం సరైనది కాదు. గడిల గుట్టను సందర్శించడానికి వచ్చే టూరిస్ట్ ల వలన టూరిజం శాఖకు పార్కింగ్ టోల్గేట్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా హెూటల్లు, కూల్ డ్రింక్స్, పాన్ షాపులు తదితర వ్యాపార కార్యకలాపాల ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశం కలుగుతుంది. ఇప్పటికైనా టూరిజం అటవీ శాఖ అధికారులు స్పందించి రమణక్కపేట గడీల గుట్టను ట్రెకింగ్ స్పాట్ గా మార్చడం కోసం చేసిన ప్రతిపాదనలను కార్యరూపంలోకి తేవాలి, గడీల గుట్టను టూరిజం స్పాట్ గా మార్చాలి.

# నేరేడుచర్ల బీసీ హక్కుల సాధన సమితి బిసి జేఏసీ ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి స్ఫూర్తితో బీసీ రాజ్యాధికారం సాధిద్దాం

**ప్రజాదర్బార్ నేరేడుచర్ల**

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలి లో శ్రీకాంతాచారి 16 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం పలువురు మాట్లాడుతూ.. సామాజిక తెలంగాణ లక్ష్యాన్ని సంపూర్ణం చేయడానికి బీసీ సమాజం కంకణం కట్టుకోవాలని, తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన 1400 మంది తెలంగాణ అమరవీరుల లక్ష్యాన్ని చేరుకునేందుకు బీసీ రాజ్యాధికారం సాధించుకునేందుకు కంకణం కట్టుకోవాలని ఎలాంటి త్యాగానికైనా వెనకాడ రాదని కోరారు. తెలంగాణ దశాబ్దాల కాలంగా పరాయి పాలనలో వలసవాదుల పాలనలో చిక్కి దోపిడీకి గురైందని స్వరాష్ట్ర ఏర్పడితే నీళ్లు,నిధులు, నియామకాలు వస్తాయని నిరుద్యోగ సమస్య పరిష్కారం ఉందని ప్రతి ఇంటికి ఉద్యోగం వస్తుందని ఆశతోని తన ప్రాణత్యాగం చేశాడని కానీ బంగారు తెలంగాణ కాస్త గత పాలకుల వల్ల బాదల తెలంగాణ గానే మిగిలిందని ఇప్పటికైనా సామాజిక తెలంగాణ ఏర్పడాలంటే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలవారు ఐక్యమై బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బిసి రాష్ట్ర నాయకులు ధనంజయ నాయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు



జిన్నా రెడ్డి శ్రీనివాసరెడ్డి మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు యామిని వీరయ్య బీసీ ఎస్సి, ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు రాపోలు నవీన్ కుమార్ బీసీ జేఏసీ మండల కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య,కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్,ఏమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఇంజమూరి రాములు కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురోజు వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి మండలఅధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తు పనులు పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, డిసెంబర్ 3(ప్రజాదర్బార్, ప్రతినిధి)**

నిర్మల్ పట్టణంలో చేపట్టిన రోడ్ల మరమ్మత్తుల పనులు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్, అంబేద్కర్ చౌక్ సమీపంలో కొనసాగుతున్న రోడ్డు మరమ్మత్తుల పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలో గత వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులను సకాలంలో గా పూర్తి చేయాలని అన్నారు. గుంతల రోడ్ల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్లను సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని వివరించారు. మరమ్మత్తుల పనులన్నింటినీ నాణ్యవంతంగా చేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు పనులను పర్యవేక్షించాలని సూచించారు. వర్షాకాలం రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా పనులు చేపట్టాలని తెలిపారు.మినీ ట్యాంక్





బండ్ నుంచి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వెళ్లే మార్గంలో ఫుట్ పాత్ కు మరమ్మత్తులు చేయాలని తెలిపారు. పట్టణంలో నిరంతరం మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటాలని సూచించారు. ఆటో స్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు కలెక్టర్ హామీ ఇచ్చారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇటీవలి నిర్మాణం పూర్తయిన మినీ ట్యాంక్ బండ్ పార్కును పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, టౌన్ ప్లానింగ్ అధికారి హరిభువన్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నలుగురికి ఆదర్శంగా విద్యార్థులు: 400 అప్పగించిన పూజిత, లిథివిక్

**వరంగల్ క్రైమ్,(ప్రజాదర్బార్) 03 డిసెంబర్:**

నేటి సమాజానికి ఆదర్శప్రాయులయ్యారు ఏకశిల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పూజిత, లిథివిక్. ఈరోజు వారి విధులు నిర్వహించే ప్రాంతంలో వారికి రహదారిపై దొరికిన రూ. 400 నగదును స్వయంగా పీఎస్ (పోలీస్ స్టేషన్)లో అప్పగించడం ద్వారా నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. ఈ విద్యార్థుల నిబద్ధతను, నిజాయితీని మెచ్చుకున్న అక్కడి సిబ్బంది హన్మకొండ ట్రాఫిక్ విభాగం లో పని చేస్తున్న గంగాధరి రమేష్ కానిస్టేబుల్ ద్వారా ఈ మొత్తాన్ని ఠాణాలో జమ చేశారు. "చిన్న మొత్తమైనా, పెద్ద మొత్తమైనా పట్టింపు లేదు, నిజాయితీగా ఉండడమే ఉత్తమ జీవన మార్గం" అని ఆ విద్యార్థులను అభినందించారు. విద్యార్థి దశలోనే వీరు ప్రదర్శించిన ఈ ఆదర్శనీయమైన ప్రవర్తన నలుగురికీ మార్గదర్శకం అవుతుందని అందరూ కొనియాడారు.



# పవన్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమ స్వరూపం వేరేలా ఉండేది. మా బిడ్డలు ప్రాణాలు త్యాగం చేశారే తప్ప, ఒక్క పరాయి రాష్ట్రం వారి మీద కూడా చేయి ఎత్తలేదఅని కవిత వివరించారు. ఆనాడు సినిమా నటుడిగా మాట్లాడారు కానీ, ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం అని, ఆయన మాటలు ఆంధ్రా ప్రజలకు ఆపాదిస్తారని కవిత హెచ్చరించారు. కనుక పవన్ కళ్యాణ్ జాగ్రత్తగా ఆలోచన చేసి మాట్లాడాలని ఆమె సూచించారు.

# రాహుల్‌ను విమర్శించే స్థాయి కెటిఆర్‌కు లేదు

## మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేత కేటీఆర్‌కు లేదని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబం రాజకీయం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. విలువలు లేని రాజకీయాలు మంచిది కాదు. కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి ఇంకోసారి మాట్లాడొద్దు. కాంగ్రెస్ జాతీయ పార్టీ.. భారత రాష్ట్ర సమితి ప్రాంతీయ పార్టీ. కేటీఆర్.. ఇక్కడ రాజకీయం చేయి.. సీఎం, పీసీసీ చీఫ్, మేమంతా సిద్ధం. రాహుల్ గాంధీని విమర్శిస్తే విడిచిపెట్టనని జగ్గారెడ్డి అన్నారు.

# ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డి గారూ.. మీ చేతగానితనంతో విద్యార్థుల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని ఆగం చేయకండి అని హరీశ్‌రావు హితవుపలికారు. ఇప్పటికైనా ప్రగల్భాలు మాని.. విద్యార్థులకు కడుపునిండా మంచి భోజనం పెట్టండని సూచించారు.

# త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తున్నాయి. రూ.2 లక్షల రుణామాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం మాదే. వ్యవసాయం దండగ కాదు..పండగ చేసి నిరూపించాం. లక్షా4 వేల కోట్లు రైతుల కోసం మా ప్రభుత్వం ఖర్చు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సులే కాదు..బస్సు ఓనర్లను చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అప్పగించాం. అడిగిన ప్రతీ పేద ఇంటికి రేషన్ కార్డు ఇచ్చాం. ఆనాడు దొడ్డు బియ్యం ఇస్తే పశువులకు దాణ పెట్టేవాళ్లు. మా ప్రభుత్వం వచ్చాక సన్నబియ్యం ఇస్తున్నాం. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లునిర్మిస్తున్నాం. హుస్నాబాద్ లో దేవుళ్లేమైనా పాలించారా?. హుస్నాబాద్లో గౌరెల్లి రిజర్వాయర్ ఎందుకు పూర్తి కాలేదు. పదేండ్లు హుస్నాబాద్ నిర్లక్ష్యానికి గురైంది. గౌరెల్లి రిజర్వాయర్లు పూర్తి చేసే భాధ్యత నాది. ఆనాడు సిద్దిపేట,సిరిసిల్ల ,గజ్వేల్ నియోజకవర్గాలే అభివృద్ధి అయ్యాయి. ఐటీఐ కాలేజీలన్నింటిని ఏటీసీలుగా మార్చాం. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి నెలనెలా రూ.2వేలు ఇస్తున్నాం. అని రేవంత్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని వ్యాఖ్యానించారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో నిధులు ఎక్కువగా ఇచ్చారని.. మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్‌కు పదేళ్లు నిధులెందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు ఎన్ని నిధులైనా ఇచ్చి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

అలాగే, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీకి పలు వినతులు చేశాం.. ఆర్ఆర్ఆర్ సౌత్ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని ప్రధాన మంత్రిని కోరామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, డిసెంబర్ 8, 9న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానించారు. అలాగే, భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించిన ఆహ్వాన పత్రికను వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు.

# భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

పైలట్ ప్రాజెక్ట్ కింద నక్షలేని 5గ్రామాల్లో భూ సర్వే పూర్తి చేశామని వివరించారు. ఇవాళ(బుధవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. 6వేల మంది వీఆర్ఏలను నియమించామని తెలిపారు. 490మంది సర్వేయర్లకు లైసెన్స్‌లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి సర్వేయర్లను అలాట్ చేశామని తెలిపారు. రోవర్స్ కొనుగోలు చేసి సర్వేయర్లకు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా కుప్ప కూల్చారని..తమ ప్రభుత్వం సరిచేస్తున్నామని వివరించారు. 59 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను అధునాతనంగా నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## సంపాదకీయం

# ఎన్నికల సంస్కరణలపై చర్చించే దమ్ముందా ?

పార్లమెంట్ బృహత్తర బాధ్యతను నిర్వహించాల్సిన సమయం వచ్చింది. సమగ్ర ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. దీనిపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలి. అప్పుడే ఎన్నికల సంస్కరలప చర్చకు అర్థం ఉంటుంది. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడుతున్న వారు అప్పుడు రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల సంఘంపై విమర్శలు చేయకుండా చూడాలి. అలా చేస్తే శిక్షార్హులు అయ్యేలా చేయగలగాలి. సర్‌పై చర్చకు అనుమతించినందున పార్లమెంటులో ఈ అంశాలన్నీ చర్చించాలి. అనేకానేక అంశాలు చర్చ చేయాలి. దేశానికి గుదిబండగా మారిన గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థ, ఒకే వ్యక్తి వరుసగా చట్టసభలకు ఎన్నికవ్వడం, డబుల్ పెన్షన్లు పొందడం వంటివన్నీ ఈ ఎన్నికల సంస్కరణలపై జరిగే చర్చలో భాగం కావాలి. అప్పుడే ప్రభుత్వ చిత్తశుద్ధి కూడా బయట పడుతుంది. అలాగే విపక్షాల నిజాయితీ కూడా ప్రజలకు తెలుస్తుంది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చించకుండా ఈ అంశాలను చర్చించాలి. విపక్షాల సూచనలనలు పరిగణించాలి. అంతా కలసి సమగ్ర ఎన్నికల విధానం రూపొందించాలి. అలాగే ఇటీవల పదవీ విరమణ చేస్తూ..సుప్రీం ప్రధాన న్యయామూర్తి బిఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను కూడా చర్చించాలి.ఎస్సీల్లో క్రిమిలేయర్ వర్తింప చేయాలన్న సూచనలు సభముందు చర్చించాలి. ఇకపోతే... ఇంతగా టెక్నాలజీ పెరిగినా..దానిని కేంద్ర ఎన్నికల సంఘం వినియోగించుకోవడం లేదేమో అని అనిపిస్తోంది. ఓటర్ల జాబితా మొదలు, ఓటరు నమోదు ప్రక్రియన సులువుగా చేయడం, లేని ఓట్లను తొలగించడం అన్నది సులువుగా జరగాలి. కానీ అలా జరగడం లేదనడానికి సర్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు రుజువు చేస్తున్నాయి. ఇటీవల ఉడాయ్ 2కోట్ల ఆధార్ కార్డులన నంబర్లను తొలగించింది. ఎక్కడా గందరగోళ రాలేదు. కాన ఓటు వషయంలో మాత్రం గందరగోళం ఏర్పడుతోంది. పక్కాగా ఓటు నమోదు, జాబితా రూపకల్పన, ఓటు అడ్రస్ మార్చుకోవడం అన్నది కంప్యూటర్ ముందు కూర్చుంటే అయిపోవాలి. నకిలీ ఓటు నమోదయితే కఠిన శిక్షలు అమలు కావాలి. మనదేశంలో తప్పులకు కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే నేరాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం ఈ తరహాలో ఆలోచన చేయాలి. ఓటును ఆధార్‌తో అనుసంధానం చేయడమే గాకుండా పక్కా ఓటరు కార్డు, జాబితాను రూపొందించాలి. సర్ లాంటి ప్రక్రియను ప్రతి ఎన్నికలకు ముందు జరపాలి. దొంగ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను నిరంతరం తొలగించేలా వ్యవస్థను రూపొందించాలి. ఇకపోతే భారత ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్, దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇలాంటి వివాదాలు రాకుండా పక్కాగా లక్ష్యాలను నిర్దేశించేలా పార్లమెంట్ చట్టాలను ఆమోదించాలి. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తోపాటు గుజరాత్‌లో సర్‌పై వివాదాలు రాకుండా చేయగలగాలి. ఇకపోతే బిఎల్ఓల మృతి వార్తలను దీనికి ఆపాదిస్తూ అసలు వ్యవస్థ పనిచేయకుండా చేయాలన్న మమతా బెనర్జీ లాంటి వారికి గట్టిగా సమాధానం చెప్పాలి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్ఐఆర్ పక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారించింది. ఇసి నుంచి వివరాలు తీసుకుంది. అయినా వివాదాలు సృష్టంచేందకు విపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు సరికాదు. ఇది రాజ్యాంగ విధులను అడ్డుకోవడం తప్ప మరోటి కాదు. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయ బడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002-2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నది. నిజమైన ఓటర్లు నింపాదిగా ఉండవచ్చు. వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం లేకుండా చూడాలి. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్తాయిలో బిఎల్‌వోలు పనిచేయాలి. పక్కాగా సమాచారం సేకరించాలి. ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. సవరించిన జాబితాల్లో తప్పుడు నమోదు సమస్యలను కూడా పరిశీలించడం ద్వారా ఎక్కడా ఎలాంటి అపోహలకు తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్ తోపాటు, మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోవాలి. ప్రధానంగా టెక్నాలిజితీ నకిలీ ఓట్లకు చెక్ పెట్టవచ్చు. ఎఐ వినియోగం పెంచుకోవాలి. వయోజనులందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే మరో ధర్మం ఉండరాదు. ఎన్నో సంవత్సరాలుగా ఓటర్ల జాబితాల్లో ఉన్న పౌరులు తమ అర్హతను నిరూపించుకోవాల్సిన పరిస్థితి రాకుండా చూడాలి. ఖచ్చితమైన నమోదు బాధ్యతను కేంద్ర ఎన్నికల సంఘం పాటించాలి. అంతేగాక గందరగోళానికి దారితీసేలా చర్యలు ఉండరాదు. ఈ క్రమంలో కేంద్రం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ఓటరు నమోదు అన్నది వ్యవస్థీకృతం కావాలి. పక్కాగా ఓటు నమోదు సాగాలి. ఎన్నికల సంస్కరణలపై చర్చలో ఇలాంటి అంశాలను అన్నింటినీ చర్చించాలి. విపక్షాల సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. దేశం అభివృద్ధి చెందాలంటే పక్కా ఓటు నమోదు వ్యవహారం ఉండాలి. లోటుపాట్లను చర్చించి సమగ్ర విధానంతో ముందుకు సాగేలా సవరణలకు వెనకాడరాదు.

# జిల్లాలో మొబైల్ ఫోన్ల రికవరీలో విశేష ఫలితాలు

### - సీఈఐఆర్ (CEIR) అప్లికేషన్ వినియోగం పట్ల ఎస్పీ సూచనలు



**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 03, ప్రజాదర్బార్ ప్రతినిధి:**

జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం రోజు సెల్‌ఫోన్ రికవరీ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా గత కొద్ది రోజులుగా జిల్లాలో పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన సుమారు 60 లక్షల రూపాయల విలువ గల 65 మొబైల్ ఫోన్లను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుండికూడా గుర్తించి రికవరీ చేసి, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే బాధితులకు అందజేశారు. జిల్లాలో ఇప్పటివరకు 2183 మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ (CEIR) పోర్టల్ సాయం ద్వారా గుర్తించి యజమానులకు అందజేసినట్లు ఎస్పీ తెలిపారు. మొత్తం రికవరీ శాతం 83 కి చేరుకోవడం పోలీస్ శాఖ కృషిని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే చిన్నపాటి లావాదేవీ కూడా అసాధ్యమైపోయిందని, ప్రజల విలువైన వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్లు, పాస్‌వర్డు మొబైల్‌లోనే ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని నేరస్తులు ఫోన్లు దొంగిలిస్తున్నారని చెప్పారు. వీక్ పాస్‌వర్డు ఉన్న ఫోన్లను సులభంగా బ్రేక్ చేసి, ఫోన్ పేమెంట్ యాప్‌లు, గూగుల్ పే తదితరాల ద్వారా డబ్బులను దోచుకుంటున్నారని ఆయన హెచ్చరించారు. మొబైల్ దొంగిలించబడిన వెంటనే:

CEIR పోర్టల్ (www.ceir.gov.in)లో ఫోన్‌ను వెంటనే బ్లాక్ చేయాలి. సంబంధిత పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలి. అని ఎస్పీ సూచించారు. అలాగే సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేసే వారు తక్షణం షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి అని తెలిపారు. దొంగలు దొంగిలించిన ఫోన్లను తక్కువ ధరకు మొబైల్ షాప్‌లలో అమ్ముతున్నారని, తెలియక కొనుగోలు చేసే అమాయకులు మోసాలకు గురవుతున్నారని చెప్పారు. దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కొనుగోలు చేసినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాము అని ఎస్పీ హెచ్చరించారు.. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేయడంలో కృషి చేసిన ఐటీ కోర్ ఎస్ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ రాజా తిరుమలేష్లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# బి ఆర్ఎస్ పార్టీని వీడి..

# పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**ప్రజా దర్బార్ కందుకూర్ మహేశ్వరం. 3**

రంగారెడ్డి జిల్లా కందుకూర్ మహేశ్వరం నియోజకవర్గం లోని మహేశ్వరం మండలంలోని బి ఆర్ఎస్ వర్కింగ్ మహేశ్వరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు పలువురు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు



కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచెన్ గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన గౌడ సంఘం నేతలు మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్ కాంగ్రెస్ లో చేరారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో యాదగిరి గౌడ్ సహా గౌడ సంఘం నేతలు, పలువురు బీఆర్ఎస్ నాయకులు హస్తం కండువాలు కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీని కచ్చితంగా సర్పంచ్లను గెలిపించిందామని వారు అన్నారు. ఈ సందర్భంగా KLR మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై... పలువురు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. అందరూ కలిసి కట్టుగా పని చేసి సర్పంచ్ అభ్యర్థిని భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. అమీర్ పేట గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చెందేలా చేయాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించాలని కిచ్చెన్న కోరారు. బడుగు, బలహీన, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు, మహిళలకు అత్యధిక సీట్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ పీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ గారికి దక్కుతుందని లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం, కందుకూరు మండలాల్లో పాత, కొత్త కాంగ్రెస్ నాయకులు కలిసికట్టుగా పని చేయాలని మరోసారి klr స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటు

**చిట్యాల డిసెంబర్ 03 (ప్రజాదర్బార్)**

మిషన్ వాత్సల్య పథకం అమలులో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ డి.శ్రీను మున్సిపాలిటీ పరిధిలో వార్డు స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి నెల మొదటి శుక్రవారం రోజున కమిటి సమావేశాలు నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటి యొక్క భాధ్యతలు తెలియజేస్తూ ప్రధానంగా శిశు విక్రయాలు, బాల్య వివాహాలు,అక్రమ దత్తత, బాలల పై లైంగిక వేదింపులు జరగకుండా కృషి చేయాలనీ బాలల సమస్యలపై చర్చించి అట్టి సమస్యలు పరిష్కారం అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాలల పై లైంగిక వేధింపులు మరియు బాలల హక్కుల ఉల్లంఘనలు జరిగినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్-1098 మరియు పోలీసు 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తదుపరి తల్లిదండ్రులు కోల్పోయిన 18 సంవత్సరలలోపు బాలలు, దీర్ఘకాళిక వ్యాదులతో బాధపడుతున్న తల్లిదండ్రులు కలిగిన బాలలు మరియు దీర్ఘకాళిక వ్యాదులతో బాధపడుతున్న బాలలకు స్పాన్సర్ షిప్ ద్వారా ప్రతి నెల రూ. 4వేల ఆర్థిక సహాయం పొందవచ్చునని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజార్ సునీత, శిశు సంరక్షణ శాఖ అధికారి విద్య,రాము,



కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నర్సింగ్ రావు, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్, వార్డ్ ఆఫీసర్ లు, బిల్ కలెక్టర్, ఏఎన్ఎం లు, అంగన్వాడి టీచర్లు పాల్గొనడం జరిగింది.

# రౌడీ షీటర్ల కదలికలపై పోలీసుల ప్రత్యేక నిఘా - ఎస్పీ



**నల్లగొండ డిసెంబర్ 03 (ప్రజాదర్బార్)**

గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ అసాంఘిక కార్యకలాపాలతో భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ హెచ్చరించారు. మంగళవారం రాత్రి నల్లగొండ టౌన్, రూరల్ పరిధిలోని ముషంపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో నేర ప్రవృత్తి కలిగిన రౌడీషీటర్ల ఇండ్లలో జిల్లా ఎస్పి ఆకస్మిత తనిఖీ చేసి వారి కదలికల వివరాల పై ఆరా తీసారు. వారిని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సత్ప్రవర్తన దిశగా అడుగులు వేయాలని సూచించారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు ప్రతి ఒక్కరిపై నిఘా ఏర్పాటు చేశామని, ఏ చిన్న తప్పు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే పాత నేరస్థులను కట్టడి చేసేందుకు జిల్లా పోలీసు కార్యాచరణ రూపొందించి, నిఘా పెంచి అన్ని కోణాల్లో దృష్టి సారించిందని అన్నారు. ఇప్పటికే జిల్లాలో గత ఎన్నికల కేసుల్లో గొడవల్లో ఉన్న పాత నేరస్థులు, రౌడీ షీటర్స్ లను బైండోవర్ చేసి మళ్ళీ ఇతర నేరాలకు పాల్పడకుండా వారి కదలికల పై నిఘా ఉంచామని అన్నారు. ఎవరైన బైండోవర్ ఉల్లంఘించి గొడవలకు గాని ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ వెంట నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు,వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి,రూరల్ ఎస్.ఐ సైదాబాబు తదితరులున్నారు.

# బ్రాహ్మణ పెల్లిలో సర్పంచ్ పదవి కోసం వేలంపాట

### వేలంపాట వీడియో వైరల్‌తో పోటా పోటీగా నామినేషన్లు

**మాద్గుల డిసెంబర్ 2(ప్రజాదర్బార్)**

మాడుగుల మండలంలోని పాత బ్రాహ్మణ పెల్లి గ్రామంలో సర్పంచ్ పదవి కోసం గ్రామస్తులు అంత వేలంపాట పెట్టడంతో హైదరాబాదులో స్థిరపడ్డ గ్రామానికి చెందిన వేముల సందీప్ 55 లక్షల రూపాయలకు పాట పాడిన వీడియో వైరల్ కావడంతో గ్రామానికి చెందిన పలువురు యువకులు సర్పంచ్, వార్డ్ మెంబర్ ల కోసం నామినేషన్ దాఖలు చేయడం చంచనీయాంశంగా మారింది. గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్ పదవిని ఏకగ్రీవం చేసినందుకు వేలంపాట పెట్టిన సమయంలో వచ్చిన వేలంపాటకు ఎవరైనా విరుద్ధంగా వ్యవహరిస్తే డబల్ అమౌంటు కట్టాలనే నిబంధన పెట్టి గ్రామస్తుల సమక్షంలో వేలంపాట నిర్వహించారు ఈ వేలం పాటలో సర్పంచ్ పదవి కోసం నలుగురు తమ పాటను పాడగా చివరగా వేముల సందీప్ 55 లక్షలు పాడినప్పటికీ అతనికి సర్పంచ్ పదవి దక్కుతుందో లేదో నామినేషన్ విత్ డ్రా రోజు తేలనుంది.



# నాడు అభివృద్ధి చేసింది మనమే..
# నేడు అభివృద్ధి చేసేది మనమే..

### గంగాధర, గ్రామ పంచాయతీ, సర్పంచ్ అభ్యర్థి మడ్లపల్లి మంజుల-గంగాధర్



**ప్రజాదర్బార్,గంగాధర :**

గ్రామ అభివృద్ధి పట్ల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గతంలో చేసిన సేవలతో పాటు నేడు మరింత వేగంగా అభివృద్ధి పనులను చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని గంగాధర గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మడ్లపల్లి మంజుల- గంగాధర్ అన్నారు. గ్రామంలో ప్రాథమిక సదుపాయాల విస్తరణ, మౌలిక వసతుల పెంపు, పల్లె ప్రకృతి కార్యక్రమాల అమలు వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంజుల వెల్లడించారు. ప్రజలకు మరింత చేరువవుతూ ప్రతి ఇంటి అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పంచాయతీ పాలన సాగిస్తామని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో ఇప్పటికే సాగిన అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలపై స్పందిస్తూ, రాబోయే కాలంలో చేపట్టబోయే అభివృద్ధితో గ్రామ ప్రజల్లో ఆశావహాన్ని పెంచుతు. గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు నిస్వార్థంగా పనిచేస్తాం" అని మంజుల తెలిపారు. గతం నుంచి నేటి వరకు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నాయకత్వం ప్రజల విశ్వాసాన్ని మరింత బలపడేలా పనిచేస్తుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

# ఠాణా నాదే.. తానాషా నేనే!

**వరంగల్ క్రైమ్,(ప్రజాదర్బార్) 03 డిసెంబర్:**

వరంగల్ ఉప విభాగ పరిధిలోని ఓ రక్షకభట నిలయం సదరు అధికారి ఏకపక్ష వైఖరితో వివాదాలకు చిరునామాగా మారింది. కార్యాలయం తన సొంత సామ్రాజ్యమని, తాను చెప్పిందే వేదమని భావిస్తూ కిందిస్థాయి సిబ్బందిని, బాధితులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కింది స్థాయి సిబ్బంది పై పని ఒత్తిడి పెంచుతుండటంతో వారు మానసిక వేదనకు గురవుతున్నారని, న్యాయం కోసం వచ్చే బాధితుల పట్ల, ప్రశ్నించే విలేకరుల పట్ల ఏకవచనంతో సంభోధిస్తూ, బెదిరింపు ధోరణితో దురుసుగా ప్రవర్తిస్తుండటంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. కేవలం తనను పొగిడే ఇద్దరు ముగ్గురు మధ్యవర్తులకు మాత్రమే పెద్దపీట వేస్తూ, మిగతా వారిని లక్ష్యపెట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి. సివిల్ పంచాయితీల్లో తలదూర్చడం, రాత్రి వేళల్లోనే కేసులు నమోదు చేయడం, చిన్న చిన్న గొడవలను సాగదీయడం వంటి చర్యలతో పాటు, గస్తీ లోపంతో కాలనీల్లో గొడవలు, అనధికార మద్యం దుకాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. రాజకీయ అండదండలతోనే సదరు అధికారి ఇలా వ్యవహరిస్తున్నారా లేక ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

# ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ అభివృద్ధి పేద ప్రజలకే ..



**ప్రజా దర్బార్ కందుకూరు డిసెంబర్. 3**

రంగారెడ్డి జిల్లా కందుకూరు మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరులోని ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ఫలాలు పేదలకే అందాల్లీ KLR అతిరథ మహారధులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు ప్రపంచ దిగ్గజాలను మహేశ్వరం నియోజకవర్గానికి రప్పిస్తాం.. ప్రపంచంలో ఉన్న వ్యాపార దిగ్గజాలను మహేశ్వరం నియోజకవర్గానికి తీసుకొస్తామని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో జరిగే గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా KLR మాట్లాడుతూ... సమసమాజ నిర్మాణం జరిగినప్పుడే బీద, పేదరికం పోతుందన్నారు. ఫ్యూచర్ సిటీలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తే మరో మహానగరం, గొప్ప పట్టణంగా మారాబోతుందని. అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుత హైదరాబాద్ విస్తరణ ఇబ్బందికరంగా ఉండటం వల్ల శివారు నగరానికి మెట్రో, హైస్పీడ్ రైలు, అంతర్జాతీయ కంపెనీలు, స్కిల్ యూనివర్శిటీ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తే... మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ప్రముఖులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి, రోడ్డు, రవాణా వ్యవస్థలు ఏర్పాటు చేసినట్లు కిచ్చెన్న తెలిపారు.

# ఠాణా గడప తొక్కితే న్యాయం దక్కుతుందనే భరోసా ఇవ్వాలి




**వరంగల్ క్రైమ్,(ప్రజాదర్బార్) 03 డిసెంబర్:**

పోలీస్ స్టేషన్‌కు వస్తే తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. మిల్స్ కాలనీ ఠాణాలో నూతన రిసెప్షన్ ప్రాంగణాన్ని బుధవారం ప్రారంభించిన ఆయన.. పోలీసు శాఖకు వన్నె తెచ్చేలా సిబ్బంది పనితీరు ఉండాలని ఆకాంక్షించారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించడంతో పాటు రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని, నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్ అవసరమని స్పష్టం చేశారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి కవిత, ఏసీపీ శుభం ప్రకాష్, ఇన్‌స్పెక్టర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# హిందూ దేవీదేవతలపై విషం చిమ్ముతున్న కాంగ్రెస్ నేతలు

## ఉద్దేశ్యపూర్వకంగానే ముఖ్యమంత్రి వ్యాఖ్యలు
## హిందువులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి
## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి



**జిల్లాప్రతినిధి పెద్దపల్లి, డిసెంబర్ 03 (ప్రజాదర్బార్):** హిందువులు భక్తితో పూజించే దేవీదేవతలను అవహేళన చేస్తూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ప్రజలు భగ్గుమన్నారు. ముఖ్యమంత్రి అహంకారపూరిత మాటలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం ఆధ్వర్యంలో బుధవారం కమాన చౌరస్తా వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, హిందూధర్మంపై కాంగ్రెస్ పార్టీ హద్దులు దాటి విషాన్ని చిమ్ముతోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి సహజ స్వభావమైన హిందూ వ్యతిరేక భావజాలాన్ని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో మరోసారి బహిర్గతం అయ్యిందని విమర్శించారు. సనాతన హిందూ ధర్మమన్నా, హిందువులన్నా కాంగ్రెస్ పార్టీకి మింగుడుపడదని, ఎంఐఎం పార్టీకి మోకరిల్లి ఓట్లకోసం అవమానించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో కూడా కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలంటే కాంగ్రెస్ అని దిగజారి మాట్లాడి, రాజకీయాలను భ్రష్టు పట్టించారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సైతం ఇదే కోవలో సనాతనధర్మంపై అనుచిత వ్యాఖ్యలకు పాల్పడిందని గుర్తు చేశారు. తెలంగాణాలో హిందువులంతా ఏకం కావాల్సిన అవసరం ఉందన్న ఆయన సంఘటితం కాకపోతే కాంగ్రెస్ ఆగడాలు కొనసాగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు చిలవేరు ఓదెలు, భూషణవేన శ్రీనివాస్ గౌడ్, అక్కెపల్లి క్రాంతికుమార్, పర్శ సమయ్య, మౌటం నర్సింగం, వెల్లంపల్లి శ్రీనివాస్ రావు, మంథని కృష్ణ, పెండ్యాల కుమార్, మోర మనోహర్, తుడి రవీందర్, ప్రమోద్, బండ కరుణాకర్, వెంకటకృష్ణ, రాజాం కొమురయ్య, సాయి, కాసనగొట్టు విజయ్, కొమిర్శెట్టి రమేష్, కృష్ణ, జెట్టి రాజు, శానగొండ సంపత్ చారి, మెరుగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో..
## - విశిష్ట వక్తగా గీతం అధ్యాపకురాలు ప్రొఫెసర్ ప్రీతి




**పటాన్ చెరు, డిసెంబర్ 3, (ప్రజాదర్బార్):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో విశిష్ట వక్తగా పాల్గొని, తన నైపుణ్యాలను ఇతరులతో పంచుకుంటున్నట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. భువనేశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఈనెల 1-2 తేదీలలో డేటా ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ టెక్నాలజీపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఆమె విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు. అందులో ఆమె ఐవోటీ, సెన్సార్ టెక్నాలజీలపై అంతర్దృష్టితో కూడిన ప్రసంగం చేయడమే గాక, అత్యాధునిక దృక్పథాలు, వాస్తవ ప్రపంచ వినియోగాలను పరిచయం చేసినట్టు పేర్కొన్నారు. ఇది ఆయా ప్రతినిధుల ప్రశంసలను అందుకోవడమే గాక, విశిష్ట అతిథులు కేఐఐటీ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ గణపతి పాండా, బీసీయూటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఎ.రత్, ఎస్ఓఏ విశ్వవిద్యాలయ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ పి.కె.పాత్ర, ఐఎంఐటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ దేవీప్రసాద్ దాస్ వంటి ప్రముఖులు ఆమెను సత్కరించినట్టు తెలియజేశారు. దీనికి ముందు, ఇండోర్ లోని శ్రీ వైష్ణవి విద్యాపీఠ్ విశ్వవిద్యాలయ సహకారంతో భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం (ఏఐయూ)లోని విద్యా, పరిపాలనాభివృద్ధి కేంద్రం (ఏఏడీసీ) నిర్వహించిన అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్ డీపీ)లో కూడా ప్రొఫెసర్ పర్వేకర్ విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు. పరిశోధనను సాధికారపరచడం: ప్రభావవంతమైన పరిశోధన అభివృద్ధికి సాధనాలు, సాంకేతికలు అనే ఇతివృత్తంతో ఈ ఎఫ్ డీపీ సాగిందన్నారు. పరిశోధన నీతి, కాపీరైట్ సాధనాలు, ఉత్తమ పద్ధతులపై ప్రభావవంతమైన సెషన్ ను పర్వేకర్ నిర్వహించి, విద్యా పరిశోధనలో సమగ్రత, నాణ్యత యొక్క ప్రాముఖ్యతను వివరించినట్టు తెలియజేశారు. విశ్వవిద్యాలయం తరఫున పలు వేదికలలో ప్రొఫెసర్ పర్వేకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు పలువురు గీతం ఉన్నతాధికారులు హర్షం వెలిబుచ్చారు.




# రోటరీ సేవలు అభినందనీయం
## ఎమ్మెల్యే ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం ఆర్థిక సాయం : అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్




**నిజామాబాద్ డిసెంబర్ 03: ప్రజా దర్బార్ ప్రతినిధి:** రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ & రోటరీ క్లబ్ ఆఫ్ జగిత్యాల సెంట్రల్ సంయుక్త ఆధ్వర్యంలో, నిజామాబాద్ రోటరీ సర్వీసెస్ ట్రస్ట్ వారి సహకారంతో, ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఉచిత కృత్రిమ కాలు (జైపూర్ ఫుట్) పంపిణీ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ దివ్యాంగులకు కృత్రిమ కాలును అందజేసి ఆశీర్వచనాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ–: రోటరీ క్లబ్ వారు చేస్తున్న సేవ దివ్యాంగుల జీవితల్లో వెలుగులను తీసుకొని వస్తుంది.. రోటరీ క్లబ్ ట్రస్ట్ వారు 2009 నుండి సేవ కార్యక్రమలు చేయడం అభినందనీయం.. దివ్యాంగులకు కృత్రిమ కాలును అమర్చి వారికి నూతన ఉత్తేజాన్ని కల్పిస్తున్న ఈ రోటరీ క్లబ్ ట్రస్ట్ వారి సేవ అభినందనీయమని కొనియాడారు..

దివ్యాంగుల పునరావాసం, సాధికారత కోసం రోటరీ చేస్తున్న సేవలను కొనియాడారు. సమాజంలో దివ్యాంగుల పట్ల సహానుభూతితో అందరూ ముందుకొస్తే వారి జీవితాల్లో వెలుగు వస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా, నిజామాబాద్ రోటరీ సర్వీసెస్ ట్రస్ట్కు ప్రతి సంవత్సరం ఎమ్మెల్యే ట్రస్ట్ ద్వారా రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయల) ఆర్థిక సాయం అందిస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ప్రకటించారు... అదేవిధంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా ఎటువంటి సహాయ సహకారాలైన అందిస్తానని తెలియజేశారు..ఈ నిర్ణయం సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు తోడ్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో %చీ=జు% చైర్మన్ ఆకుల.అశోక్ ,రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్యామ్ అగర్వాల్ , కార్యదర్శి గోవింద్ జవహర్, కోశాధికారి జుగల్ రాజు , బీజేపీ నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా వికలాంగుల సేవా సంఘం అధ్యక్షుడు చంటిబాబు ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలో ర్యాలీ

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 (ప్రజా దర్బార్):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వివిధ మండలాల నుండి వికలాంగుల సోదరీ సోదరా మ ణులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అలాగే పాత బస్టాండు,గాంధీ చౌక్, రాజీవ్ మార్గ్,కొత్త బస్టాండు, కృష్ణవేణి చౌ, మీదుగా ర్యాలీ నిర్వహించారు. మరియు ప్రపంచ వికలాంగుల దినోత్సవం సంద ర్భంగా అధ్యక్షు డు చంటి బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు వికలాం గుల పట్ల చట్టసభలో అన్ని అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు. విద్యా, వైద్యం, నిరు ద్యోగిత, జీవనో పాధి, ప్రభుత్వ పథకాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం రిజర్వేషన్, కల్పించాలని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేడు ప్రపంచంలో 193 దేశాలు వికలాంగుల దినోత్సవం డిసెంబర్ 3 ను ప్రతి






దేశం కూడా జరుపుకుం టున్నారని ఆయన తెలియపరి చారు వికలాంగులు అనేవారు సమాజంలో తక్కువ ఏం కాదని, అలాగే సకలాంగులతో, వికలాంగు లు ఛాలెంజ్ చేస్తూ.. అన్ని రంగాల లో.. వికలాంగులు రాణిస్తున్నారు అని గుర్తు చేశారు. అలాగే వికలాం గులు అనేవారు సమాజంలో ఆత్మవిశ్వాసంతో, పట్టుదల, శక్తి సామర్థ్యాలతో, సొంతంగా తమ పనులు చేసుకుం టున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ మండలాల వికలాంగుల సోదరి సోదరా మనులు అందరూ పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేశారు.

# నేరేడుచర్ల ట్రాన్స్ కో ఏ ఈగా సుజానా బాధ్యత స్వీకరణ

**ప్రజాదర్బార్, నేరేడుచర్ల** నేరేడుచర్ల మండల నూతన ట్రాన్స్ కో ఏ ఈ అసిస్టెంట్ ఇంజనీర్గా కుక్కడపు సుజన నియమితులయ్యారు విద్యుత్ కార్యాలయంలో ఆమె లాంచనంగా పదవీ బాధ్యత చేపట్టారు.

ఈ కార్యక్రమంలో డి ఈ వెంకట కృష్ణయ్య, ఏడీ ఈ నాగిరెడ్డి ,పాలకీడు ఏఈ పందిరి శ్రీనివాస్, బదిలీ అయిన ఏఈ రవి వర్మతో, పాటు సబ్ డివిజనల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు నూతన ఏఈ సృజనకు వారు శుభాకాంక్షలు తెలిపారు

# ఆర్ యూ బి పనులు డ్రైనేజీ ఓవర్ ఫ్లో పైప్ లైన్ గురించి పరిశీలన





**అల్వాల్, డిసెంబర్ 3 (ప్రజాదర్బార్):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధి తుర్కపల్లి రైల్వే గేట్ వద్ద జరుగుతున్న ఆర్ యు బి నిర్మాణం పురోగతిని బుధవారం రైల్వే శాఖ, జీహెచ్ఎంసీ, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పరిశీలించారు. డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్యను సమస్య పై సమీక్షించారు. ఆర్ యూ బి నుండి విబి సిటీ మీదుగా కొంపల్లి, బొల్లారం రోడ్డు వరకు సంజీవ రెడ్డి గార్డెన్ అవుట్ లెట్ కు అనుసంధానించే ప్రత్యేక ఆర్సీసీ డ్రైనేజీ లైన్ వేయాలనే ప్రతిపాదన పై చర్చించారు. స్థానిక కాలనీలకు శాశ్వత పరిష్కారం దిశగా ఉంటుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే మదనపల్లి హనుమంతరావు వాటర్ బోర్డు జనరల్ మేనేజర్ అశోక్ రెడ్డితో మాట్లాడి చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రత్యేకమైన ఆర్ సి సి డ్రైన్ లైనును అభ్యర్థించినట్లు కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ వెల్లడించారు. పరిసర కాలనీలలో పాదయాత్ర చేసి పరిశీలించారు. కాలనీవాసులు తమ సమస్యలను వివరించారు. కార్యక్రమంలో డీజిఎం సాంబయ్య, డిఈ రఘుల పుట్టినరోజు కావడంతో కేక్ కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమంలో కాలనీల అధ్యక్షులు మురళీకృష్ణ, వంశీకృష్ణ, రాధాచరణ్, పద్మారావు, బాషా, ఆచార్య, స్వర్ణలతా ఆచార్య, కమల బ్యూరా, పింకీ సింగ్, బిందుసింగ్, రకీ పండిత్, రేణుక, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ అధికారులు జీఎం సునీల్, డీజీఎం సాంబయ్య, మేనేజర్ సుజయ్, జీహెచ్ఎంసీ డీఈ రఘు, ఏఈ రవళి, వర్క్ ఇన్స్పెక్టర్లు, రైల్వే కాంట్రాక్టర్ అధికారిక బృందంతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్రెడ్డి, లడ్డురెడ్డి, బాల్రెడ్డి, ఆనంద్, రమేష్, స్వామి, రాజ్బాబు, వెంకట్, రమేష్, స్వామి, రాజ్బాబు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో సీఎం రేవంత్ వ్యాఖ్యలపై ఆగ్రహావేశం
## దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ కార్యకర్తలు



**చేవెళ్ల, డిసెంబర్ 03 (ప్రజాదర్బార్):** హిందూ దేవీదేవతలను అవమానించినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆగ్రహానికి గురి చేస్తున్నాయని చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్రెడ్డి మండిపడ్డారు.రంగారెడ్డి జిల్లా,చేవెళ్ల పట్టణ కేంద్రంలోబీజేపీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతభావాలను దెబ్బతీసే వ్యాఖ్యలు ఎవరివైనా సహించేది లేదని, హిందూ సాంప్రదాయాలపై ఉద్దేశపూర్వకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం ప్రభుత్వం తక్షణమే ఆపాలని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట, డిసెంబర్ – 03, ప్రజాదర్బార్:** గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆర్ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. కేజీ టూ పీజీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో తరగతి గదిలో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం మెనూపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి డిసెంబర్ 3.** భూపాలపల్లి పట్టణం కారల్ మార్క్స్ కాలనీ లోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో 11వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. పూజారులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ దేవన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత



**కల్వకుర్తి డిసెంబర్ 3 (ప్రజాదర్బార్ )** ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామానికి చెందిన మస్న రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తీర్మని రవీందర్ గౌడ్, ఆలయ డైరెక్టర్ మొండేళ్ల రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాంద్ పాషా, మొండేళ్ల అశోక్, నాయకులు మనోహర్ రెడ్డి, డా.రాజేష్,అమీర్,తాళ్ల శేఖర్, రవీందర్ సాగర్, కాటమోని జంగయ్య, మన్సూర్, షాకేర్ తదితరులు ఉన్నారు.

# కోతుల బెడదకు కొండముచ్చు
## దండేపల్లిలో ఓ అభ్యర్థి వింత ప్రచారం



**దండేపల్లి, డిసెంబర్ 3(ప్రజా దర్బార్) :** గ్రామాల నుంచి పట్టణాల వరకు ఇప్పుడు ఎక్కడ చూసినా కోతుల బెడద తీవ్రంగా ఉంది. చేతికొచ్చిన పంటను నాశనం చేయడం, ఇళ్లల్లోకి చొరబడి సామాగ్రిని ధ్వంసం చేయడం, చిన్నపిల్లలపై దాడులు చేయడం వంటి ఘటనలతో జనం బెంబేలెత్తిపోతున్నారు.పంచాయితీ ఎన్నికలు ప్రజలు పాశుపతాస్త్రంగా ఉపయోగించుకుంటున్నారు. దండేపల్లి మండల కేంద్రంలో గత రెండు రోజుల క్రితం ప్రజలు కోతులు,కుక్కల బెడద తీర్చిన వారికే తమ ఓటు అంటూ ప్లకార్డులు పట్టి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అయితే దీనికి స్పందించిన కాంగ్రెస్ పార్టీ బలపర్చుతున్న రాజేశ్వర్ సమస్యకు పరిష్కారంగా ప్రస్తుతం ఒక వింత ప్రచారం తెరపైకి తెచ్చాడు. అదే కొండముచ్చు అస్త్రం కొండ ముచ్చుతో గ్రామంలో కోతుల బెడద తీర్చుతాను అంటూ ఎకంగా కొండ ముచ్చును తీసుకరావడంతో పాటుగా మరో మూడు తీసుక వస్తానని హామి ఇస్తూ ప్రచారం నిర్వహిస్తున్నాడు.

# పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న మంత్రి



**ములుగు, డిసెంబర్ 03(ప్రజాదర్బార్):** ములుగు పట్టణ కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ సభ్యుడు ఎండీ సోహెల్ పుట్టినరోజు సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి సీతక్క కేక్ కట్ చేపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, గండ్రత్ జయాకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అభినయ్ చారి యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో అల్లుడి దారుణం: మామపై కత్తితో దాడి

**వరంగల్ క్రైమ్,(ప్రజాదర్బార్)03డిసెంబర్ :** రామన్నపేటలో చోటుచేసుకున్న కుటుంబ కలహాల ఘటనలో, అల్లుడు వాకిటి అనిల్ (36) తన మామ గున్నాల ప్రభాకర్పై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ దాడిలో ప్రభాకర్ కడుపు, నడుము భాగాల్లో గాయపడ్డారు. మట్వాడ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం... హన్మకొండకు చెందిన అనిల్, గత నాలుగేళ్లుగా మద్యానికి బానిసై తన భార్య వాకిటి శ్రీకన్యను వేధిస్తున్నాడు. ఈ క్రమంలో డిసెంబర్ 2 రాత్రి మద్యం సేవించి వచ్చిన అనిల్ భార్యపై దాడికి యత్నించగా, ఆమె అక్క కోత్త లావణ్య ఇంటికి చేరింది. ఆగ్రహంతో అక్కడికి చేరుకున్న అనిల్, గొడవ ఆపేందుకు వచ్చిన మామ ప్రభాకర్పై కత్తితో దాడి చేశాడు. పక్కింటివారి జోక్యంతో గొడవ సద్దుమణగగా, గాయపడిన ప్రభాకర్ను ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బాధితురాలు కోత్త లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాకిటి అనిల్పై తగిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ కరుణాకర్ వెల్లడించారు.

## రైల్వే ట్రాక్ పై ఉల్లిగడ్డ ఆకారంలో ఉన్న నాటు బాంబును కొరికి కుక్క మృతి

**సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయొద్దు ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 3 ప్రజా దర్బార్**

కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ పై ఉల్లిగడ్డ ఆకారంలోని నాటు బాం బును కొరికి ఒక కుక్క మృతి చెందడం జరిగిం దని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని చెత్త పడేసే ప్రదేశం నుండి ఒక కుక్క తినే పదార్థంలా భావించి అడవి జంతువులను వేటాడటానికి తయారు చేసిన నాటుబాంబును రైల్వే ట్రాక్ మీదకు తీసుకువచ్చి కొరకడంతో అది ప్రేలి కుక్క అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ఎస్పీ వివరించారు.నాటు బాంబులను చెత్తలో పడేసిన వ్యక్తుల గురించి పోలీసులు విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ ఘటనలో మరేవిధమైన కోణం లేదని ఎస్పీ నిర్ధారించా రు.కావునా ఎవరూ కూడా సోషల్ మీడియాలో ఈ విషయంపై తప్పుడు ప్రచారం చేయొద్దని కోరారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదన కలెక్టర్ శ్రీజ





**తల్లాడ డిసెంబర్ 3 ప్రజా దర్బార్ ప్రతినిధి ఐ కుటుంబరావు**

పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పై అధికారులు జాగ్రత్తలు వహించాలి అని అదరపు కలెక్టర్ శ్రీజ బుధవారం తల్లాడ మండలంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సజీవుగా చేపట్టాలని అధికారులకు ఆమె సూచించారు అదేవిధంగా సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ కేంద్రాలకు వచ్చిన వారిని మాత్రమే అనుమతించాలని నామినేషన్ పత్రాలతో పాటు గెజిటెడ్ డిక్లరేషన్ సమర్పించిన అంగీకరించాలని అన్నారు అదేవిధంగా నామినేషన్ వేసే అభ్యర్థులు సమన్వయంతో అధికారులకు సహకరించవలసిందిగా ఆమె తెలిపారు అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో సురేష్ బాబు తహసిల్దార్ కరుణాకర్ రెడ్డి ఎవో కృష్ణార్జున రావు తదితరులు ఉన్నారు.

## ఏకగ్రీవ సర్పంచ్‌కు విశ్వబ్రాహ్మణుల సన్మానం



**జన్నారం, డిసెంబర్ 2 (ప్రజాదర్బార్)**

లింగయ్యపల్లి గ్రామానికి కొత్తగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ కొత్తపల్లి వనిత-శ్రీనివాస్ దంపతులను విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు మంగళవారం ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధికి నూతన సర్పంచ్ శ్రమించాలనే ఆకాంక్షను నాయకులు వ్యక్తం చేశారు. సన్మాన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్, యశోద గురువయ్య, మండల అధ్యక్షుడు వేయికండ్ల రవి చారి, రేణ్ణగూడ అధ్యక్షులు లక్ష్మినా చారి, ప్రధాన కార్యదర్శి బందోజీ లక్ష్మినరసయ్య, కంచి నరసయ్య, శ్రీనివాస్, కిరణ్, హనుమాన్ శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర భక్తులకు త్రాగునీటి ట్యాంకర్ ఏర్పాటు



**మల్లకల్ మండల్ డిసెంబర్ 3 (ప్రజా దర్బార్):**

ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు మల్దకల్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో మూడు వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. బుధవారం మల్దకల్ ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి, మేనేజర్ నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకులను పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడు తూ గత కొన్ని సంవత్సరాలుగా తమ బ్యాంకు ఆధ్వర్యంలో జాతర భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగేంద్రబాబు, ఆర్డిఓ యశ్వంత్, ఎల్ బి ఓ కీర్తి, క్యాషియర్ అచ్యుత్, సిబ్బంది ఆశన్న, రఘు, వెంకటమ్మ, మాజీ సర్పంచ్ సీతారామరెడ్డి, మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాజు, నరేందర్, బాదామి శ్రీనివాసులు, బాదామి రాజు, వీరారెడ్డి, వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది పదవి కాదు.. అప్పుల ఊబి..!

## రాజకీయల మోజులో జీవితాలు అతలాకుతల కుటుంబాలు ఆగం




**నంగునూర్ డిసెంబర్ 03 ప్రజా దర్బార్**

గ్రామపంచాయతీ ఎన్నికలు అంటే రాష్ట్ర రాజకీయాల్లో చాలా కీలకంగా పరిగణిస్తారు. గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలకు మామూలు పోటీ కావు. సర్పంచ్ ఎన్నికల్లో దిగేవారు జాగ్రత్తగా ఉండాలి. నేను సర్పంచ్ అనిపించుకోవడానికి 15 నుంచి 20 లక్షలు ఖర్చు చేస్తారు కానీ ఓడిన తర్వాత తన కుటుంబాన్ని ఆ ఓటమిచ్చిదిమేస్తుంది కావున సర్పంచ్ అభ్యర్థులు ఆలోచించి తమ ఖర్చు వ్యాయాలను తగ్గించుకోవాలి. గెలవడం లక్ష్యంగా పెట్టుకుంటే గెలిచిన తర్వాత ఒత్తిడిలను అభివృద్ధి కష్టాలు భావించడం కష్టం.

**అభివృద్ధి చేసి అప్పుల ఊబిలో చిక్కి**

గతంలో ఎంతో మంది సర్పంచులు తమ సొంత డబ్బులతో రోడ్లు వీధిలై ట్లు భవనాలు నిర్మించారు బిల్లులు రాక అబ్బులు పేరుకుపోయిన ఘటనలు చాలా ఉన్నాయి. ఒక్కో సర్పంచ్ సుమారుగా 15 నుంచి 20 లక్షల వరకు సొంతంగా ఖర్చు చేసిన ఉదాహరణలు ఉన్నాయి. సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు అప్పుల భారం భరించలేక ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు కూడా నమోదయ్యాయి.

**ఓ యువత ఓటు హక్కును అమ్ముకోకు**

ఓటర్లు కూడా తమ ఓటు హక్కు విలువను గుర్తించాలి. ఓటును డబ్బుకు మందు బాటిళ్లకు బిర్యానీలకు అమ్ముకుంటే రేపు మీరు ప్రశ్నించే హక్కు ఉండదు. డబ్బు తీసుకోకుండా ఓటు వేస్తే గ్రామంలో ఉన్న సమస్య వస్తే పరిష్కరించకుంటే ఎందుకు సమస్య పరిష్కారం కావట్లేదని నిలదీసే అధికారం ఉంటుంది.

**యువత రాజకీయాల్లోకి రావాలి**

ఈ సారి గ్రామాల్లో యువతి యువకులు మహిళలు అందరూ ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం ఉంది. మన అభ్యర్థి విలువ ఉన్నవాడ చదువుకున్నవాడ అభివృద్ధి చేసే సామర్థ్యం ఉందా లేదా అని ప్రశ్న వేసుకుని సామర్థ్యం ఉన్న వ్యక్తిని గ్రామ సర్పంచిగా ఎన్నుకోవాలి.

# ఎమర్జెన్సీ తలపిస్తున్న అక్రమ అరెస్టులు..!

**సంక్షేమ హాస్టల్లో 114 మంది విద్యార్థులు చనిపోయినందుకా విజయోత్సవాలు**

**రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాకేష్**




**హుస్నాబాద్ డిసెంబర్ 3 ప్రజాదర్బార్**

ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని తలపించే విధంగా విద్యార్థుల పక్షాను -విద్యారంగ సమస్యలను ఎత్తిచూపితే హుస్నాబాద్ లో సీఎం సభ ఉన్న కారణంగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే ఏబీవీపీ నాయకులను జిల్లా కేంద్రంలో మరియు హుస్నాబాద్ మండల కేంద్రంలో ఈరోజు తెల్లవారుజామున గం. 5 లకే అక్రమ అరెస్టు చేయడాన్ని ఏబీవీపీ సిద్ధిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం కాదు పోలీసుల పాలన, ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీ పాలనను తలపించే విధంగా విద్యార్థుల పక్షాన విద్యారంగ సమస్యల పరిష్కరించడానికై ప్రశ్నించే గొంతులను అణిచివేసే విధంగా పోలీసులను అడ్డం పెట్టుకొని ముందస్తు అరెస్టులతో నిర్బంధించడం సరికాదని విమర్శించారు. విద్యాశాఖను గాలికి వదిలి రాజకీయాలు చేస్తూ మళ్లీ ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు గడుస్తునందున విజయోత్సవాలు అని హుస్నాబాద్ గడ్డపై నిర్వహిస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది విజయోత్సవ సభ కాదని ప్రభుత్వం ఏర్పడిన ఈ 2 సంవత్సరాలలో ప్రభుత్వ గురుకులాలలో సంక్షేమ హాస్టల్ల లో ఫుడ్ పాయిజన్ కి గురై చనిపోయిన 114 మంది విద్యార్థులు శవాలపైన రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు ఆరు గ్యారెంటీలలో ఒక్కటైనా విద్యార్థులకు వివా వికాసం పేరుతో 5 లక్షల ఎట్టి విద్య భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ కడతామన్న హామీలు గంగలో వదిలేసి కనీసం విద్యాశాఖను పట్టించుకోకుండా నిర్వీర్యం చేస్తూ విద్యాశాఖకు మంత్రి నియమించకుండా సీఎం వద్దనే విద్యాశాఖను పెట్టుకొని చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చరిత్ర ఇంజనీరింగ్ కళాశాలలో యాజమాన్యాలు స్వయంగా 3 సార్లు బంద్ కి పిలుపునిచ్చినప్పటికీ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ బకాయిలను విడుదల చేయకుండా కళాశాల యాజమాన్యాలను స్వయంగా ముఖ్యమంత్రి ప్రెస్ మీట్ పెట్టి బెదిరించినటువంటి దుస్థితి నెలకొంది అన్నారు ఇలా రాష్ట్ర ప్రజలనే కాకుండా విద్యార్థులను కూడా మోసం చేస్తూ పేద మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను దూరం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థులే గుణపాఠం చెప్తారని అన్నారు అరెస్ట్ అయిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంసాని రాకేష్, జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్,నగర కార్యదర్శి చరణ్ నగర ఉపాధ్యక్షుడు రాజు, నగర సంయుక్త కార్యదర్శి , సంతోష్‌లు ఉన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి

**త్వరలో యూడీఐడీ కేంద్రం సేవలు అందుబాటులోకి..**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం**

**ఆటల పోటీల నిర్వహణ..**

**బ్యాంక్ లింకేజ్ రుణాల అందజేత**




**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ - 03, ప్రజాదర్బార్ ప్రతినిధి:**

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఆటల పోటీల కార్యక్రమం బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని, ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. దివ్యాంగులు అందరితో పాటు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో సెర్ప్ ఆధ్వర్యంలో త్వరలో యూడీఐడీ కేంద్రం అందుబాటులోకి రానున్నదని తెలిపారు. దానిలో పూర్తిస్థాయిలో సేవలు అందుతాయని పేర్కొన్నారు. డే కేర్ సెంటర్ సేవలు సైతం త్వరగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. రెగ్యులర్‌గా శిబిరాలు నిర్వహిస్తూ అలింకో ద్వారా సహాయ ఉపకరణాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం సిరిసిల్ల పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మీ వికలాంగుల సంఘానికి ఎస్ బీ ఐ ఆధ్వర్యంలో రూ. 8 లక్షల బ్యాంక్ లింకేజ్ రుణం పత్రాన్ని ఆ సంఘం బాధ్యులకు ఇంచార్జి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలకు కృతజ్ఞతలు

**తరలివచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు పాదాభివందనం : నూతి సత్యనారాయణ**

**వైరా//డిసెంబర్ 3: ప్రజా దర్బార్**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు రాష్ట్ర హస్తకళల శాఖ సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ,, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో పాటు జిల్లాలోని ఎమ్మెల్యేలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి అశేషంగా హాజరైన జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన హాజరైన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు ఆత్మీయ పాదాభివందనం తెలిపారు... వైరా నుంచి పెద్ద ఎత్తున ర్యాలీ ప్రదర్శనతో డప్పులతో.. బైకు కార్ల ప్రదర్శనతో వందలాదిగా హాజరైన వైరా ప్రాంత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమాను లందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... నాపై చూపించిన ప్రేమ కట్టె కాలే వరకు నిలబెట్టుకుంటానని... నీ ప్రేమ ఆదరాభిమానాలు నా వెంటే ఎల్లప్పుడు ఉండాలని... కాంగ్రెస్ పార్టీకి సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించిన కాంగ్రెస్ పెద్దలకు, ఆ భగవంతునికి.. ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని.. అలుపెరుగని సైనికునీలా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు... మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా బరిలో దిగిన కార్యకర్తను అత్యంత మెజార్టీతో గెలిపించాలని అందుకుగాను గ్రామస్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.. గ్రామంలో కుటుంబంలా భావించే పార్టీలో ఏమైనా అరమరికలు ఉంటే మండల కమిటీకి స్థానిక ఎమ్మెల్యే కు జిల్లా కమిటీకి తెలియచేయాలని... ఎంతో ఐక్యతతో అన్నదమ్ములా.. కలిసికట్టుగా పనిచేసే ప్రతి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి విజయ దుందభి మోగించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో తృతీయ స్థానం




**పెద్దపల్లి, డిసెంబర్ 03 (ప్రజా దర్బార్ ):**

రాష్ట్రస్థాయి ఉమెన్ టేబుల్ టెన్నిస్ పోటీలలో పెద్దపల్లి జిల్లా ఉమెన్ జట్టు తృతీయ స్థానం సాధించింది. హైదరాబాదులోని మోహినాబాద్ ఫైర్ఫాక్స్ స్పోర్ట్స్,రిసార్ట్ లో నవంబర్ 28,29,30 తేదీల్లో నిర్వహించిన 12 వ తెలంగాణ రాష్ట్రస్థాయి,ఇంటర్ డిస్టిక్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ చాటిన పెద్దపల్లి జిల్లా ఉమెన్ జట్టు వివిధ జట్ల పై విజయం సాధించి సెమీఫైనల్ లో హైదరాబాద్ తో తలపడి ఓడిపోయి తృతీయ స్థానంలో నిలిచింది. విజయం సాధించిన జట్టును పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, ప్రధాన కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, అసోసియేషన్ సభ్యులు పల్ల సురేష్, దాసరి రమేష్, ఎస్కే ఇక్బాల్, ప్రణయ్, తిరుపతి లు అభినందించారు.

## ఎంపీడీఓ కార్యాలయం, ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ తనిఖీ చేసిన వ్యయ పరిశీలకులు



**తంగళ్ళపల్లి, డిసెంబర్ - 03, ప్రజాదర్బార్**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం, ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. తంగళ్ళపల్లి ఎంపీడీఓ కార్యాలయం, అలాగే జిల్లెల వద్ద ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ను పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత ప్రపంచాన్ని చేరుకోవడమే లక్ష్యంగా ఏరోవాకేర్ సేవలు

**-ఇందులో భాగంగా ట్రాన్స్‌ఫార్మింగ్ టుమారో ఫౌండేషన్‌తో భాగస్వామ్యం**



**హైదరాబాద్, డిసెంబర్ 03 (ప్రజా దర్బార్) :**

క్షయవ్యాధి కారణంగా ప్రాణాలను కోల్పోకుండా, క్షయ రహిత ప్రపంచాన్ని సృష్టించాలనే సామాజిక దృక్పథంతో ఏరోవాకేర్ అనే వైద్య సంస్థ(స్వచ్ఛంద సేవా సంస్థ) బుధవారం తెలంగాణలోని ఇండియన్ రెడ్‌క్రాస్‌లో అధికారికంగా ప్రారంభించిందని ఏరోవాకేర్ సహ వ్యవస్థాపకురాలు శ్రీక్షిత సోలిపురం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మింగ్ టుమారో ఫౌండేషన్(టీటీఎఫ్) భాగస్వామ్యంతో, క్షయవ్యాధిని సమూలంగా నివారించడానికి, తొలగించడానికి, కమ్యూనిటీలు, వైద్యులు, ఆవిష్కర్తలను ఐక్యం చేసి మార్పు తీసుకురావడానికి ఏరోవాకేర్ బయలు దేరుతోందని తెలిపారు. ఏరోవాకేర్ సహ వ్యవస్థాపకురాలు మాయా చిటోర్ మాట్లాడుతూ క్రిటికల్ కేర్ రవాణాకు ప్రాధాన్యతను మెరుగు పరచడానికి, ఆరోగ్య శిబిరాలు, రక్తదాన సంబంధిత కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి, విపత్తులు, వైద్య అత్యవసర పరిస్థితులలో త్వరగా స్పందించగల స్వచ్ఛంద సేవకుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి వారు కలిసి పని చేస్తారని తెలిపారు. సామాజిక బాధ్యతగా ప్రారంభించిన ఏరోవాకేర్‌కు శాసనసభ సభ్యురాలు, టీటీఎఫ్ ప్రతినిధి ఎఎస్.పొన్నన్న, పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డా.హేమ భార్గవ, మెడిఎలాజ్ వ్యూహాత్మక సలహాదారు సచిన్ వైద్య మద్దతును అందించినట్లు తెలిపారు.

## సిద్ధి వినాయక ఆలయ ముఖద్వారం ప్రారంభించిన కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్





**మల్కాజిగిరి, డిసెంబర్ 3, (ప్రజాదర్బార్):**

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని యాదవ నగర్ లో గల సిద్ధి వినాయక ఆలయ ముఖ ద్వారాన్ని బుధవారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మాట్లాడుతూ మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సలహా, సూచనల మేరకు డివిజన్లోని అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు చేపడు తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు అయితే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జన్నాయిగూడ ఆలయ నూతన కమిటీ ఎన్నిక





**ప్రజా దర్బార్ మహేశ్వరం డిసెంబర్. 3**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీలోని జన్నాయిగూడ లక్ష్మీనరసింహ ఆలయ నూతన కమిటీ.ఆలయాల ప్రతిష్ట పెంచాలి: లక్ష్మారెడ్డి జెన్నాయిగూడ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: KLR. అన్నారు. నూతన చైర్మన్. ను ఎ నుకోవడం జరిగింది. తుక్కుగూడ మున్సిపాలిటీ జెన్నాయిగూడ శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆలయాన్ని యాదగిరిగుట్ట మాదిరిగా తీర్చిదిద్దాలని నూతన ధర్మకర్తల మండలికి కేఎల్ఆర్ సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం జెన్నాయిగూడ శ్రీ లక్ష్మీ నరసింహా దేవాలయ నూతన ఛైర్మన్ కోటగళ్ల రంజిత్ కుమార్ సహా కమిటీ సభ్యులతో దేవాదాయ, ధర్మాదాయ అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి... నూతన కమిటీ ఛైర్మన్ సహా సభ్యులు జమ్మల నారాయణరెడ్డి, సౌకుంట్ల సుప్రజా, పాశం రవీందర్, సొప్పారి దర్శన్, వేదపండితులు, ఆలయ ఈవోను ఘనంగా సన్మానించారు. ఆలయ ప్రతిష్ట పెంచి... భక్తులకు ఇబ్బందులు లేకుండా, అభివృద్ధి జరిగేలా చూడాలని ధర్మకర్తలకు కిచ్చెన్న సూచించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని.. సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ నెంబర్ వన్ రాష్ట్రంగా ఎదగాలని... మహేశ్వరం మహానగరంగా అభివృద్ధి చెందాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఆలయంలో ప్రత్యేకపూజలు చేసి... ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు KLR ఈ కార్యక్రమంలో గుడి నూతన కమిటీ సభ్యులు సహా కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీలు, మార్కెట్, ఆలయ కమిటీలు, స్థానిక నాయకులు, వేదపండితులు, అధికారులు పాల్గొన్నారు.

## రాజోలి మండలంలో.. ఎన్నికల ప్రభావంతో రూ.1,28,543 ఇంటి పన్నులు వసూల్..!




**అలంపూర్ నియోజకవర్గం (ప్రతినిధి) డిసెంబర్ 3 ప్రజాదర్బార్‌బీ**

గద్వాల జిల్లా ,అలంపూరు నియోజకవర్గం పరిధిలోని రాజోలి మండలంలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా..సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల సందర్భంగా ఏళ్లుగా బకాయి ఉన్న ఇంటి పన్నులు వసూలయ్యాయి. ఎన్నికల నామినేషన్లు వేయడానికి పోటీ చేసే అభ్యర్థులతో పాటు బలపరిచే వ్యక్తుల బకాయి ఉన్న ఇంటి పన్నులు చెల్లించాలని నిబంధన ఉండడంతో రాజోలి మండలంలో రూ. 1,28,543 ఇంటి పన్నులు చెల్లించారు. అత్యధికంగా మండల కేంద్రమైన రాజోలిలో .. రూ. 80,264 లు వసూల్ అయ్యాయని అధికారులు తెలిపారు.

## ఘనంగా ఉద్యమకారుడు శ్రీకాంత్ చారి వర్ధంతి



**నల్లగొండ డిసెంబర్ 03 (ప్రజాదర్బార్)**

మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంత్ ఆచారి 16వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నల్గొండ పట్టణ కేంద్రంలో విగ్రహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటూరు వెంకటాచారి, సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 2009లో తెలంగాణ ప్రకటన కోసం తెలంగాణ ప్రజలు మొత్తం ఎదురుచూస్తున్న సందర్భంలో తెలంగాణ ప్రకటన వెనుకకు తీసుకోవడాన్ని జీర్ణించుకోలేక హైదరాబాద్ సెంటర్లో కిరోసిన్ పోసుకొని ప్రాణత్యాగం చేసుకున్న శ్రీకాంత్ ఆచారి జై తెలంగాణ అంటూ ప్రాణాలు అంకితం చేసినటువంటి తెలంగాణ కోసం వారి కుటుంబాన్ని గాని సరియైన న్యాయం దక్కలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ కి శ్రీకాంత్ ఆచారి పేరు నామకరణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరల్ల విజయ్ కుమార్, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, గడ్డం శంకరయ్య, చిట్టి మల్ల దశరథ, ఏరుకొండ హరి, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, తిరుపతయ్య గౌడ్, రాజు పగిళ్ల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో అబ్జర్వర్లు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

### జి పి ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం



**నిర్మల్, డిసెంబర్ 3(ప్రజాదర్బార్, ప్రతినిధి)**

సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్లు) తమ ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం అన్నారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నిక విధుల్లో పాల్గొనబోయే సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్ అయేషా మస్రత్ ఖానం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లుగా విధులు నిర్వహించబోయే అధికారులకు ముందుగానే సమాచారం అందించామని అన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులంతా పోస్టల్ బ్యాలెట్ ఓటు విధానాన్ని వినియోగించుకొని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. శిక్షకులు అందించిన సమాచారాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ, ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని వివరించారు.

**పంచాయితీ ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం :.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

పంచాయతీ ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సూక్ష్మ పరిశీలకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా, ఎన్నికకు ముందు, ఎన్నిక సమయంలో, ఎన్నిక తర్వాత, ఓట్ల లెక్కింపు సమయంలో అనుసరించాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు. సమయానుసారం ఓటింగ్ నమోదు వివరాలను పైఅధికారులకు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. మైక్రో అబ్జర్వర్లకు అందించిన కరదీపికలను అనుసరించాలని చెప్పారు. ఎటువంటి సందేహాలు ఉన్న పై అధికారులను సంప్రదించాలని సూచించారు. రెండో దశలో భాగంగా మరోసారి సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ అందిస్తామని అన్నారు. ఎన్నికల నిర్వహణలో నిర్దేశించిన అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నమోదు చేయాలని తెలిపారు. పలువురు శిక్షకులు మైక్రో అబ్జర్వర్లకు తమ ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, ఎల్డీఎం రామ్ గోపాల్, శిక్షకులు, మైక్రో అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటా..

### గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన నయూమ్ ఖాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి రెండు లక్షల ఆర్థిక సహాయం అందించిన మైనంపల్లి హన్మంతరావు



**మల్కాజిగిరి, డిసెంబర్ 3, (ప్రజాదర్బార్):**

మల్కాజిగిరి నియోజక వర్గంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మల్కాజిగిరికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు నయామ్ ఖాన్ కు బుధవారం గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను యశోద ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా, ప్రస్తుతం అక్కడే చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు యశోద ఆసుపత్రికి వెళ్ళి నయూమ్ ఖాన్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా నయామ్ ఖాన్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తన వంతుగా రెండు లక్షల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. బాధితుడికి ఆసుపత్రిలో అయ్యే మొత్తం వైద్య ఖర్చుల ను కూడా తానే భరిస్తానని ఆయన కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు.ఆ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి నయూమ్ ఖాన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ మల్కాజిగి రిలో పేదలు,మరీ ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ కారులకు, కాంగ్రెస్ పార్టీ నాయకుల కు, కార్యకర్తలకు ఎవరికైనా ఏ కష్టం వచ్చినా, ఎలాంటి సమయంలోనైనా తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీనిచ్చారు.

# “ఆదాయంలో రెండో స్థానం.. పనుల్లో చివరి స్థానం..!?

### - అయిజ మునిసిపాలిటీని పట్టించుకోని సర్కార్
### - భరత్ నగర్ కాలనీలో 6 నెలలుగా డ్రైనేజీ సమస్య ప్రజలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం”

**అలంపూర్ నియోజకవర్గం (ప్రతినిధి )డిసెంబర్ 3, ప్రజా దర్బార్ :**

అలంపూర్ నియోజకవర్గం పరిధిలోని భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో, బుధవారం భరత్ నగర్ కాలనీని నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. భరత్ నగర్ కాలనీలో గత 6 నెలలుగా డ్రైనేజీ శుభ్రం చేయకపోవడం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. డ్రైనేజీ మూసుకుపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి, డెంగ్యూ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులు విస్తరిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నఅధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మునిసిపాలిటీ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఆదాయ వసూళ్లలో అయిజ మునిసిపాలిటీ రెండో స్థానంలో ఉన్నా, పనుల విషయంలో మాత్రం చివరిస్థానంలో ఉండడం దురదృష్టకరం. ఇంత ఆదాయం వచ్చినా ప్రజల సమస్యలను పరిష్కరించకపోవడం పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమనీ, స్థానికంగా ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, అలాగే MLA, MLC , కాంగ్రెస్ ఇంచార్జ్, నాయకులు, రాజకీయ కక్షసాధించడమే తప్ప ప్రజల కోసం పనిచేయడం లేదు. ప్రజలు తమకు ఓటు వేయలేదనే కారణంతో కక్షపూరితంగా ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే చర్య.“ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదు. అవినీతి, అక్రమాలు, నిర్లక్ష్యమే కాంగ్రెస్ ప్రభుత్వ రూల్‌బుక్ అయ్యింది. ప్రజల ఆరోగ్యం, భద్రత వంటి ప్రాథమిక అంశాలను కూడా గాలికి వదిలేశారని” తీవ్రంగా విమర్శించారు. అయిజ మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో ప్రజలు వెంటనే సమస్య పరిష్కారం కోరుతున్నా, అధికారులు మాత్రం పరస్పరం బాధ్యతలు తోసిపుచ్చుకుంటూ కాలయాపన చేస్తున్నారు. డ్రైనేజీలు నిర్మించడంలో నిర్లక్ష్యం, ఉన్న డ్రైనేజీలను శుభ్రం చేయడంలో నిర్లక్ష్యం, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ఆరోగ్య విభాగం అత్యవసర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలు తీర్చడంలో విఫలమవుతున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరిస్తూ, “ప్రజల కోసం పోరాడటంలో ఎప్పుడూ వెనక్కి తగ్గం” అని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ ఉపాధ్యక్షులు బెల్లంకొండ నాగరాజు, ఖుషి, టి.నరసింహులు, విటల్, సునందమ్మ, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.




# హిందూ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

### నిర్మల్‌లో సీఎం దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు



**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రజాదర్బార్, ప్రతినిధి)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళను అవమాన పరుస్తూ హిందూ సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని నిరసిస్తూ బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో ముస్లిం అంటే కాంగ్రెస్%ౌ%కాంగ్రెస్ అంటే ముస్లిం” అని మాట్లాడిన రేవంత్ రెడ్డి హిందువులను, హిందూ దేవీదేవతలను ఇలా అవమానపరచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర మతస్తుల దేవుళ్లపై వ్యాఖ్యలు చేసే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. హిందూ దేవుళ్ళను తూలనాడిన సిఎం ముక్కు నేలకురాకి హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, జిల్లా బి జె వై ఎం అధ్యక్షులు ఒడిసెల అర్జున్,అల్లం భాస్కర్, శ్రీ రామోజీ నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఓడ్నాల రాజు, నాయకులు పొన్నం నారాయణ గౌడ్, ఆడెపు సుధాకర్, తోట సత్యనారాయణ, అయ్యన్న గారి రాజేందర్, కొండాజి శ్రావణ్, విజయ్, జప ప్రసాద్, గంజి రాజు, రంజిత్, దిలీప్, సాత్విక్, రాము, మహేష్, రవి,లింగం, బంటి, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి మాజీ ఎంపీటీసీ శీలం తిరుపతి

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు



**ముత్తారం, డిసెంబర్ 03 (ప్రజాదర్బార్)**

స్థానిక సర్పంచ్ ఎలక్షన్ లో ముత్తారం మండలంలోని ఓడేడు బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.ఓడేడు మాజీ ఎంపీటీసీ శీలం తిరుపతి బుధవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. తిరుపతికి కండువా కప్పి మంత్రి శ్రీధర్ బాబు పార్టీలోకి ఆహ్వానించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కష్టపడి పార్టీ ప్రకటించిన అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యంగా పోరాడుదాం విజయం సాధిద్దాం..

### చలో హైదరాబాద్ మహా ధర్నాకు బయలుదేరిన షాద్ నగర్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టులు




**రంగారెడ్డి 3 డిసెంబర్ (ప్రజాదర్బార్):-**

జర్నలిస్టుల హక్కులకు ఐక్యంగా పోరాడి విజయాన్ని సాధిద్దాం అనే నినాదంతో చలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమానికి షాద్ నగర్ నియోజకవర్గ జర్నలిస్టులు బయలుదేరారు.ఏ ప్రభుత్వం అధికారంలో వచ్చినా కేవలం హామీలకే పరిమితమై జర్నలిస్టులకు మేలు చేయడం లేదని టీయూడబ్ల్యూజే ఐజేయు నాయకులు వెల్లడించారు. నేడు మహాధర్నా నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశం అక్రిడేషన్ జారీ చేయడంలో నిర్లక్ష్యం, అదేవిధంగా ఇళ్ల స్థలాలను ఇవ్వకపోవడం, హెల్త్ కార్డులు జారీ చేయకపోవడం వంటి ఎన్నో నిర్లక్ష్యపు వాగ్దానాలు అదేవిధంగా జర్నలిస్టుల కుటుంబానికి హాస్పిటల్లో చికిత్సకు అవకాశం కల్పించాలంటూ విన్నవించడానికి మహాధర్నా ద్వారా ప్రభుత్వానికి మేలుకొలిపి విజయం సాధించాలనే సంకల్పంతో మహాధర్నా కార్యక్రమం రూపు దాల్చిందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి టియుడబ్ల్యూజే (ఐజేయు) ఎల్లప్పుడూ కూడా పోరాటం చేస్తుందని వెల్లడించారు. జర్నలిస్టులకు మేలు జరిగే వరకే పోరాటం ఆగదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దన్నారం రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నరసింహ,గౌరవ అధ్యక్షులు ఫెరోస్ ఖాన్, ప్రింట్ మీడియా అధ్యక్షులు ఫణీంద్ర,ఉపాధ్యక్షులు మల్లికార్జున్ నాయక్,ప్రధాన కార్యదర్శి నీరటి శివకుమార్,షాద్ నగర్ డివిజన్ సంయుక్త కార్యదర్శి అల్వాల దర్శన్, ఈసీ మెంబర్ ఇలియాజ్, జర్నలిస్టులు రజాక్, ఆకుల శ్రీనివాస్, సమీ, జగన్, సవాళ్ల రాజు, శేఖర్, బంగారు మల్లేష్,రవి, శివకుమార్ గౌడ్, శ్రావణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసముందర్ గ్రామంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**ప్రజా దర్బార్ న్యూస్ నిజామాబాద్ జిల్లా**

కమ్మర్‌పల్లి మండలంలోని కొనసముందర్ గ్రామంలో శ్రీ భూదేవి,శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అయ్యనిక బ్రహ్మోత్సవాలు పూజా కార్యక్రమాలు అర్చకులు అనుదీప్, ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి.గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన స్వామివారి ఊరేగింపు,స్వస్తి పుణ్యావాచన కార్యక్రమం,అఖండ దీప ఆరాధన,యాగశాల ప్రవేశం మరియు గరుడ ఆవిష్కరణ వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం వ్రతానికి అభిషేకం,ప్రత్యేక అలంకరణ,నది జలాలతో స్వామివారికి అభిషేకం అనంతరం వసంతోత్సవం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12.20 గంటలకు శ్రీదేవి,భూదేవి సమేత వెంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం, సాయంత్రం 6.20 గంటలకు రథోత్సవం భక్తుల సందర్శనకు అందుబాటులో ఉంటుంది. మూడవ రోజు తెల్లవారుజామున సుప్రభాత సేవ,చక్రతీర్థ విహారము,నాగవెల్లి డోలోత్సవం వంటి ఉత్సవాలు భక్తిభావంతో జరగనున్నాయని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మెల్ల గంగాధర్ గౌడ్,ఉపాధ్యక్షుడు శెట్టిపల్లి గంగాధర్.క్యాషియర్ కంతి గంగాధర్,కార్యదర్శులు కాలేరు రాజేశ్వర్,సామ బాపురెడ్డి,చెలిమెల గంగాధర్.గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అవకాశంఇవ్వండి...అభివృద్ధి చేస్తా

అష్టా సర్పంచ్ అభ్యర్థిగా రావుల లావణ్య శ్రీనివాస్



**ముథోల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 03(ప్రజా దర్బార్):**

నిర్మల్ జిల్లా ముథోల్ మండల పరిధిలోని అష్టా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అభ్యర్థి ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో తనకు గ్రామ ప్రజలు ఆదరించి సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని రావుల లావణ్య - శ్రీనివాస్ కోరారు. బుధవారం బ్రాహ్మణ గాం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా రావుల లావణ్య శ్రీనివాస్ నామ పత్రం సమర్పించారు. ఆమె మాట్లాడుతూ అధికారంలో లేకున్నా గతంలో సొంత డబ్బులతో అష్టా గ్రామ అభివృద్ధికి కృషి చేశామని, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నాయకుల అండతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఆమెతోపాటు గ్రూప్ సభ్యులైన 1 వార్డ్ సభ్యులు మిద్ద ప్రమీల సురేష్, 2 వార్డ్ సభ్యులు గడ్డం వినోద్, 3 వార్డు సభ్యులు కౌడల్లా చిన్నన్న, 5 వార్డ్ సభ్యులు బాసర గంగన్న, 6 వార్డ్ సభ్యులు బొంగు సంతోష్, 7 వార్డ్ సభ్యులు సూర్గుల సావిత్ర (చిన్నక్క ), 8 సభ్యులు బ్యాగరి జ్యోతి దయాకర్, 9 వార్డ్ సభ్యులు శంభు లక్ష్మి భోజన్న, బ్రహ్మంగావ్ నందు అష్ట నుండి ర్యాలీగా బయలు దేరిలో నామ పత్రాలను సమర్పించామని వారు పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన

## ముస్లిం మైనారిటీలు



**మహదేవపూర్, ప్రజాదర్బార్,డిసెంబర్ 03**

మహదేవపూర్ మండలంలోని మైనార్టీలు భూపాలపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజాబాపు, మహదేవపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనారిటీ నాయకులు.

### అయ్యప్ప స్వామికి

## ప్రత్యేక పూజలు

ఆలయ చైర్మన్ రెడ్డి శెట్టి శ్రీనివాస్



**ప్రజాదర్బార్ / జవహర్ నగర్ :**

అయ్యప్ప స్వామి చల్లని దీవెనలతో జవహర్ నగర్ లోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు బుధవారం జవహర్ నగర్ లోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి కి ఆలయ చైర్మన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామిని భక్తితో పూజిస్తే అన్ని శుభాలే జరుగుతాయని ఆయన తెలిపారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి జమాల్ పూర్ నవీన్ కుమార్ శ్రీమన్నారాయణ కోట శ్రీనాథ్ గుప్తా గడ్డమీది విజయ్ అయ్యప్ప స్వాములు భక్తులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### గాజీపూర్‌లో

## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

**తాండూర్ డిసెంబర్ 3(ప్రజాదర్బార్)**

పెద్దమెులి మండల పరిధిలోని గాజీపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో మాజీ సర్పంచ్ ఆనంద లక్ష్మి సాయిలుగౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తలారి సుశీల వీరప్పకు మద్దతుగా నామినేషన్ ఉపసంహరించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు సుమారు వందమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



### కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో

## నాటు బాంబుల కలకలం

నాటు బాంబు పేలి కుక్క మృతి చెందింది

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 3 ప్రజా దర్బార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రైల్వే స్టేషన్ లో నాటు బాంబు పేలి కుక్క మృతి చెందడంతో రైల్వే స్టేషన్ ప్రాంతం కలకలం రేపింది. నాటు బాంబు పేలి కుక్క మృతి చెందిందనే సమాచారం తెలుసుకున్న స్టేషన్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ హుటాహుటిన రైల్వే స్టేషన్‌కి చేరుకొని ఆ ప్రాంతమంతా పోలీసులతో సందర్శించారు. పంట పొలాలను అడవి జంతువులను (అడవి పందులు) ధ్వంసం చేస్తున్నాయనే పంటలను కాపాడుకునేందుకు కొందరు వ్యక్తులు పంట పొలాలలో పెట్టే నాటు బాంబులను ఒక అండర్ వేర్‌లో దాచి దాచినట్లుగా భావిస్తున్నారు. సంచిలో ఉన్న నాటుబాంబులను ఒక కుక్క ఎత్తుకు వచ్చి ఉల్లిగడ్డ ఆకారంలో ఉన్న బాంబులను కుక్క కొరకడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు.

ఆ సంచులలో మొత్తం ఆరు నాటు బాంబులు ఉన్నాయని





మిగిలిన ఐదు బాంబులను జి ఆర్ పి పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. జి ఆర్ పి ఎస్సై సాయి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### ఆరోగ్య అవగాహనతో

## రసవత్తరంగా ఫుడ్ ఫెస్టివల్

రావులపల్లి మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వినూత్న కార్యక్రమం

పౌష్టికాహారంపై చిన్నారులకు బోధన



**చేవెళ్ల,డిసెంబర్ 03 (ప్రజాదర్బార్):**

ఆరోగ్యమే మహాభాగ్యం... మంచి ఆహారపు అలవాట్లు విద్యార్థి దశ నుంచే పెంపొందితేనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,సామాజిక కార్యకర్త మరియు పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు పాప గారి ఆశీర్వాదం అన్నారు. రావులపల్లి మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహిం చిన ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లి దండ్రుల సహకారంతో వివిధ రకాల శాఖాహార వంటకాలు సిద్ధం చేశారు. అనంతరం వాటిని తోటి విద్యార్థులకు వడ్డించి పర స్పరం పంచు కున్నారు. ఈ సందర్భంగా పాప ఆశీర్వాదం మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పౌష్టికాహారంపై అవగాహన పెరగడంతో పాటు ఇంటి పనుల్లో తల్లిదండ్రులకు సహకరించే నైపుణ్యం,వ్యాపార మెలకువలు, స్వయం ఉపాధి భావన వంటి విలువలు అభివృద్ధి చెందుతాయి.ఆరోగ్యానికి హానికరమైన ఆహారపు అలవాట్లకు బదులుగా సమతుల్యమైన ఆహారపు సంస్కృతి పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు మోర లక్ష్మణ్,అంగన్వాడీ టీచర్లు కమల,ఈశ్వరమ్మ, దేవమ్మలు పాల్గొన్నారు.



### హిందూ దేవతల వ్యాఖ్యలపై

## రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి



**నిజామాబాద్ డిసెంబర్ 03: ప్రజాదర్బార్ ప్రతినిధి:**

రేవంత్ రెడ్డి హిందువుల పై ప్రతేక్ష దాడి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి" నిజామాబాద్ జిల్లా లో బీజేపీ జిల్లా అధ్యక్షులు. కులాచారి. దినేష్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిజామాబాదు నగరం లోని నిఖిల్ సాయి చౌరస్తా లో నల్ల రబ్బాడ్జి లతో ధరించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు.కులాచారి.దినేష్ మాట్లాడుతూ మొన్న సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవి దేవతలను అవమానించేలా చేసిన వ్యాఖ్యలు క్షమించలేనివని అన్నారు గతం లో కెసిఆర్ హిందూ గాళ్ళు బొందుగాళ్ళు అంటే పాతలానికి పాతేషారాణి గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికు కాంగ్రెస్ పార్టీ కి కూడా అదే దుస్థితి పడుతుంది అన్నారు ఇవన్నీ ఒక వర్గం ఓట్ల కోసం చేస్తున్న రాజకీయ నాటకమని కులాచారి. దినేష్.తీవ్రంగా విమర్శించారు. ఒక వర్గం మన్ననలు పొందడానికి హిందువులను బాధించే వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ నాయకుల సంప్రదాయమైపోయిందని ఆయన మండిపడ్డారు.ఓట్ల కోసం హిందూ భావాలను రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే,బీజేపీ జిల్లా వ్యాప్తంగా పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు. హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసే ధైర్యం మీకు ఎవరు ఇచ్చారు? వెంటనే ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పండి.లేదంటే మీ ప్రభుత్వమే ప్రజల కోపంతో కూలిపోతుంది' అని కులాచారి.దినేష్ స్పష్టం చేశారు.హిందూ సమాజాన్ని అవమానించే ఔటేటెడ్ రాజకీయాలు ఇక పనిచేయవని, ఇలాంటి వ్యాఖ్యలను ప్రజలు అస్సలు సహించరని అన్నారు మత రాజకీయాల మీద మాట్లాడే కాంగ్రెస్ హిందువులు రేవంత్ ఖాన్ మాట్లాడిన మాటలకూ నోరు లేవడం లేదు ఎందుకు అని ప్రశ్నించారు ఈకార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి.పోతంకర్ లక్ష్మి నారాయణ,నాగోల్ల లక్ష్మి నారాయణ,ఆకుల శ్రీనివాస్, బూరుగుల.వినోద్, ఇప్పకాయల కిషోర్,మల్లేష్ గుప్తా,గడ్డం రాజు,అంబదాస్ రావు,నారాయణ యాదవ్,గిరిబాబు,యాదల నరేష్, ఆమందు విజయ్ కృష్ణ ఆనంద్,చిరంజీవి బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### పంచాయతీ ఎన్నికలలో

## ఎలాంటి ఆవంచనియ సంఘటనలు జరగకుండా చర్యలు

సిపి సాయి చైతన్య

**నిజామాబాద్ డిసెంబర్ 03 ప్రజా దర్బార్ ప్రతినిధి:**

పోలీస్ కమిషనరేటు పరిధిలోని ఆర్మూర్ డివిజన్ పరిధిలో 3వ విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావడం జరిగింది. ఈ సందర్బంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవింద్ పేట్ గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం మరియు ప్రాధమిక పాఠశాలను పర్యవేక్షించడం జరిగింది. అక్కడ ఎన్నికల సందర్బంగా తీసుకుంటున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సదర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఆరోపణలకు, అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేస్తు, పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల వాటి ప్రకారం పటిష్టమైన బందోబస్తులు నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ సిబ్బందికి నామినేషన్ సెంటర్ దగ్గరలో 100 మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగ కుండా చూడాలని, ఎస్.ఎస్.టి మరియు ఎఫ్.ఎస్.టి ల ప్రకారం అన్ని మండలాల యందు పర్యవేక్షించడం జరుతున్నాయని, సమస్యాత్మకమైనని, అతి సమస్యాత్మక మైనవని ఏర్పాటు చేసి వాటి ప్రకారం బందోబస్తు ఏర్పాట్లు మరియు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ ఎలప్పుడు పోలీసు అధికారులకు సహకరించాలని అన్నారు. ఈ సందర్బంగా ఆర్మూర్ ఎ.సి.పి వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ శ్రీ సత్యనారాయణ గౌడ్ మరియు ఆర్.ఓ డి. సర్పయ్య ఎ.ఆర్.ఓ శ్రీ శ్రీనివాస్ గౌడ్, సెక్రెటరీ సుఖన్య. ప్రిన్సిపాల్ ఇందిరా మరియు సిబ్బంది పాల్గొన్నారు.






## బైక్‌ను ఢీ కొట్టిన ఇసుక లారీ

వాహనదారుడికి తీవ్రగాయాలు

అపస్మారక స్థితిలో ద్విచక్ర వాహనదారుడు



**మంగపేట,డిసెంబర్ 03(ప్రజాదర్బార్):**

ఇసుక లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు కి తీవ్ర గాయాలైన సంఘటన మంగపేట మండలంలోని రాజుపేట పెట్రోల్ బంకు సమీపంలో ఏటూర్ నాగారం బూర్గంపాహాడు ప్రదాన రహదారిపై బుధవారం సాయంత్రం జరిగింది.ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేట పెట్రోల్ బంక్ సమీపంలో మండలములోని బ్రాహ్మణ పెల్లికి చెందిన దాగం సుదర్శన్ (40 ) అనే వ్యక్తి బ్రాహ్మణపల్లి నుంచి రాజుపేట వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో రాజపేట వైపు నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వైపు వెళ్తున్న ఇసుక లారీ వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుదర్శన్ కు తీవ్ర గాయాలు కాగా ద్విచక్ర వాహనం సైతం ధ్వంసం మైంది. తీవ్రంగా గాయపడ్డ సుదర్శన్ ను స్థానికులు గ్రహించి ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలకు 108 వాహనంలో తరలించారు. అక్కడ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి

## ఆలయంలో ప్రత్యేక పూజలు



**మల్కాజిగిరి, డిసెంబర్ 3, (ప్రజాదర్బార్):**

ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మార్గశిర శుద్ధ త్రయోదశి హనుమత్ వ్రతాన్ని పురస్కరిం చుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా శ్రీ సంకట విమో చన ఆంజనేయ స్వామి వారికి విశేష అభి షేకం, ఫల పుష్ప వస్త్రాలంకరణ, అప్పాల మాల, వడమాల సేవలను ఆలయ అర్చకుల చేత ఘనంగా నిర్వహించారని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. అర్చకులు డా. తులసి వెంకట రమణాచార్యులు ఆధ్వర్యంలో హనుమాన్ సహస్రనామార్చన, సింధూర పూజ వ్రతము నిర్వహించారు. అనంతరం స్వామి వారికి మహా నివేదన హారతి, మంత్ర పుష్పము, తీర్థ ప్రసాదాలు, స్వామివారి రక్షలు వితరణ చేశా రు.ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు సానాధి శంకర్, హేమంత్ కుమార్, భక్తులు సూర్యనారాయణమూర్తి, మదన్ మోహన్ రెడ్డి, శ్రీనివాసాచారి , వరద రాజు సత్యం, రవీంద్ర రెడ్డి, సంతోష్ కుమార్, రాధ, దేవి, సునీత, రేఖ, జయశ్రీ, రాజ్యలక్ష్మి, పద్మ జ, మాధవి, దుర్గాభవాని, బాలు తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### పినపాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా

## నామినేషన్ వేసిన గుర్రం శ్రీను



**తల్లాడ డిసెంబర్ 3 ప్రజా దర్బార్ ప్రతినిధి ఐ కుటుంబరావు**

తల్లాడ మండలం పినపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుర్రం శ్రీను భారీ జనాభాతో కలిసి ర్యాలీగా బుధవారం పినపాక గ్రామంలో నామినేషన్ వేయడం జరిగింది. ఈ నామినేషన్ వేసే కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ ఉప చైర్మన్ కాపా సుధాకర్ పాల్గొని గుర్రం శ్రీను కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పినపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కలిసిన

## నంగునూరు మండల కాంగ్రెస్ కార్యకర్తలు

**నంగునూర్ డిసెంబర్ 03ప్రజా దర్బార్**

ఈరోజు కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వల్లాల నవీన్ యాదవ్ తన గెలుపులో భాగంగా ప్రచారంలో పాల్గొన్నటువంటి ఒక సామాన్య కార్యకర్త అయినటువంటి సిరికొండ గ్రామము ఇల్లంతకుంట మండలము రాజన్న సిరిసిల్ల జిల్లా కి చెందిన ఉమ్మరవేణి రాజు గత కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మరణించడంతో ఆ విషయం తెలుసుకొని పెద్ద మనసుతో ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి సిరికొండ గ్రామానికి వెళుతున్నటువంటి మార్గంలో సిద్దిపేటలోని రంగదాంపల్లె చౌరస్తాలో జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో రాజుతోపాటు ప్రచారంలో పాల్గొన్నటువంటి పాలమాకుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుబసవరాజు రాములు మరియు సీనియర్ నాయకులు పొర్ల రాజు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత మొట్టమొదటిసారిగా సిద్దిపేట ప్రాంతానికి వచ్చిన సందర్భంగా శాలువాతో సత్కరించడం జరిగింది.



### టిఎస్‌జెయూ కోరుట్ల నియోజకవర్గ

## కన్వీనర్‌గా గట్ల శ్రీనివాస్ నియామకం

### టిఎస్‌జెయూ జిల్లా అధ్యక్షుడు డా. పేట భాస్కర్




**జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 03 (ప్రజా దర్బార్)**

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ కోరుట్ల నియోజకవర్గ నూతన కన్వీనర్ గా గట్ల శ్రీనివాస్, కో- కన్వీనర్లు గా బెజ్జారపు వినోద్, దూది గణేష్, ఫిరోజ్ ఖాన్ లను నియామించినట్లు టిఎస్జేయూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా. పేట భాస్కర్, ప్రధాన కార్యదర్శి జోరిగే శ్రీనివాస్ లు ప్రకటించారు. బుధవారం మెట్ పల్లి పట్టణంలోని టిఎస్జేయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పేట భాస్కర్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనలో వారి సమస్యలు పరిష్కారంలో టిఎస్జేయూ ముందుంటుందని అన్నారు. గతంలో వున్న నియోజకవర్గం కమిటీ నాయకులు జిల్లా కమిటీ లోకి వచ్చినందున నూతన కమిటీ వేసినట్లు అన్ని మండలాల్లో నూతన సభ్యత్వాలు, కమిటీ లు వేశాక పూర్తి కమిటీ వేయనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో టిఎస్జేయూ నాయకులు కొయల్కర్ రమేష్, దికొండ మురళి, పండిత్ రాజేందర్, తరి రాజశేఖర్, బోద దివాకర్, జి రమేష్, రావిరాజ్, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### రావికంపాడు

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**చంద్రుగొండ డిసెంబర్ 03 ప్రజా దర్బార్**

చంద్రుగొండ మండలంలోని రావికంపాడు గ్రామపంచాయతీ లో బిఆర్ఎస్ పార్టీ నుంచి 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. రావికంపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భోగిన బోయిన కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు అండగా నిలబడుతుందని గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తూ మా గ్రామంలో 80 ఇందిరమ్మ ఇల్లు పూర్తికా వస్తున్నాయని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ కృషివాలనే మా గ్రామంలో నిరుపేదలు ఇందిరమ్మ ఇల్లును నిర్మించు కుంటున్నారని మా గ్రామంలో అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ కుటుంబాలు ఈ రోజున ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జారే ఆదినారాయణ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు జారే అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ నుండి

## ముగ్గురి సస్పెన్షన్



**ముత్తారం, డిసెంబర్03 (ప్రజాదర్బార్)**

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా కార్యకలాపాలకు పాటుపడుతున్న ముగ్గురిని సస్పెండ్ చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేశారు.పోతారం గ్రామానికి చెందిన 1.చెల్కల కిషన్,2.పులిగంటి రాజేశం, 3.పులిగంటి వరప్రసాద్ గత కొద్ది రోజులుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు, పలుమార్లు గ్రామ పార్టీ పెద్దలు చెప్పిన వినకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహ రించడంతో వారిని సస్పెండ్ చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ తెలిపారు.

ఇకనుండి సస్పెండ్ అయిన వారికి, కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని అన్నారు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే అతి క్రమిస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలాజీ తెలిపారు.

### భారత్ వికాస్ పరిషత్

## సేవలు అభినందనీయం

### కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి

**వరంగల్ క్రైమ్(ప్రజాదర్బార్)03డిసెంబర్:**

హన్మకొండ ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాలలో భారత్ వికాస్ పరిషత్ (బీవీపీ) ఛారిటబుల్ ట్రస్ట్, ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేయడం హర్షణీయమని కాజీపేట సహాయ పోలీస్ కమిషనర్ (ఏసీపీ) పింగిలి ప్రశాంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాన అతిథిగా పాల్గొన్న ఆయన, పేద విద్యార్థులను ఆదుకుంటున్న బీవీపీ సేవలను అభినంది ంచారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాని సాధనకు కృషిచేసి, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలని సూచించారు. మహాత్మా గాంధీ, అబ్దుల్ కలాం ఆజాద్ జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని, మార్పు ఒక్క వ్యక్తితోనే సాధ్యమని గుర్తించాలని చెప్పారు. యువత స్వామి వివేకానందుని ప్రేరణతో తమ వ్యక్తిత్వాన్ని నిర్మించుకొని, ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రశాంత్ రెడ్డి ఆకాంక్షించారు.



### కాకుల మర్రి శ్రీలత లక్ష్మణ్ బాబుకు

## బ్రహ్మారథం పడుతున్న మహిళలు



**ఏటూరు నాగారం/ములుగు జిల్లా,డిసెంబర్ 03(ప్రజాదర్బార్):**

ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ 4 వార్డు లో ప్రచారం జోరందుకున్నది బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు 4 వా వార్డుమెంబర్ ఎంపెల్లి రాజు వార్డు ముఖ్య నాయకులు ప్రజలు పాల్గొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాకులమర్రి శ్రీలతను పూల బొకేలతో ఇంటి ఆడపడుచు వచ్చిందని నుదుటన తిలకం దిద్ది వార్డులోకి ఆహ్వానించారు.తనను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రజలు అందరూ ముక్తకంఠంతో నినాదిస్తున్నారని, ప్రచార శైలిని చూస్తుంటే భారీ మెజారిటీతో గెలవడం నల్లేరు మీద నడక అని అంటున్నారు. ఏ ఇంటికెళ్లినా ఏ గడప కెళ్ళినా ప్రతి మహిళ ప్రతి అవ్వ తాత ప్రతి ఒక్కరు మీరు ఈ గ్రామంలో అనేక సేవలు చేశారు.. అందుకే కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబును తప్పకుండా పార్టీలకు అతీతంగా గెలిపించుకుంటామని ప్రజలు స్వచ్ఛందంగా తెలియజేస్తున్నారని అంటున్నారు. సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత వెంట స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొని గడపగడపకు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



### దివ్యాంగులకు చేతి కర్రలు దుప్పట్లను

## పంపిణీ చేసిన రేగళ్ల సతీష్ రెడ్డి



**ప్రజాదర్బార్ / జవహర్ నగర్ :**

అంగవైకల్యం అనేది శరీరానికి మాత్రమే కానీ మనసుకు కాదని అంగవైపర్యంతో బాధపడకుండా ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ చైర్మన్ రేగుళ్ల సతీష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి హరినాధ రెడ్డి శేఖర్ చారి లు అన్నారు గురువారం అంబేద్కర్ నగర్ లోని ఎన్టీఆర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు చేతి కర్రలు దుప్పట్లు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల వెనకబాటుకు గురి కాకుండా వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించి సమాజంలో వారికంటూ ఒక సుస్థిరమైన స్థానం ఏర్పాటు చేసేలా కార్య క్రమాలను నిర్వహించాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగ శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతి శ్రీధర్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బత్తిని బిక్షపతి గౌడ్ తెలంగాణ ఐక్యవేదిక వ్యవస్థాపకుడు మబ్బు బాలు దివ్యాంగులు పెద్ద మేతరి రాము డప్పు శీను రమేష్ సమ్మయ్య గణేష్ సోను స్వాములు వెంకట్ రెడ్డి మహేష్ చారి మాధవరెడ్డి దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి డిసెంబర్ 3**

దివ్యాంగులు ఎన్ని అడ్డంకులు ఉన్నా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ సివిల్, న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ అఖిల, ఎస్పి సంకీర్త్ హాజరై జ్యోతి







ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని రకాల సహకారాలు అందిస్తోందని తెలిపారు. సదరం సర్టిఫికెట్లు జారీతో పాటు 'భవిత' కేంద్రాల ద్వారా విద్యా నైపుణ్యాభివృద్ధికి.కృషి చేస్తున్నామని అన్నారు. ఇటీవల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో దివ్యాంగులు అద్భుత ప్రతిభ కనబరిచారని ప్రశంసిస్తూ, శాఖల ద్వారా అందుతున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. మీ అభివృద్ధి అంటే సమాజ అభివృద్ధి అని, జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. తదుపరి న్యాయ సహకార సంస్థ ఛైర్మన్ అఖిల మాట్లాడుతూ వైకల్యం ఉన్న అనేక మంది దివ్యాంగులు చిత్రకళ, ఇతర రంగాల్లో ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలుస్తున్నారు. దివ్యాంగుల హక్కులకు సంబంధించి కోర్టుకు వచ్చే దివ్యాంగులకు న్యాయవాదిని ఏర్పాటు చేసి పూర్తి న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు. నేను చేయలేను అనే భావనను వదిలి, పాజిటివ్ ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ దివ్యాంగులు డిజేబుల్ కాదని డిపెండబుల్ అన్నారు. దివ్యాంగులకు ప్రతిబంధకాలు విజయానికి అడ్డంకులు కావని, టాలెంట్ విషయంలో దివ్యాంగులు ఇతరులకంటే ఏమాత్రం తీసిపోరని తెలిపారు. లోపాలను గుర్తుచేసుకుంటూ ఆగకుండ, అవకాశాలను వినియోగించుకుంటూ ముందుకు సాగాలన్నారు. దివ్యాంగులలో అసాధ్యాన్ని సాధించే శక్తి ఉందని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డీఆర్డిఓ బాలకృష్ణ, మెప్మా పిడి రాజేశ్వరి, హెచ్ఎమ్ఆర్టీ సంస్థ అధ్యక్షురాలు కే. రజిత, ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ అధ్యక్షులు అయిలి మారుతి, పారా ఒలంపిక్స్ జిల్లా అధ్యక్షులు కుమార్ స్వామి పాల్గొన్నారు.

### వాస్తవాలను తెలుసుకొని

## గిరిజన ప్రజలకు సేవ చేయాలి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం 03 డిసెంబర్ 25. ప్రజా దర్బార్ ప్రతినిధి.**

ఉపాధ్యాయ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినిలు వాస్తవాలను తెలుసుకొని మంచి ఉపాధ్యాయులుగా గిరిజన సమాజానికి సేవ చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలలో ఐటీసీ పేపర్ బోర్డు వారి సహకారంతో మూడు లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేయబడిన వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఈడీ కళాశాలలో విద్యార్థినిలకు సమకూరుస్తున్న సౌకర్యాల గురించి, జీవితంలో స్థిరపడడానికి ఎంచుకున్న గోల్ గురించి విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఈడీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిల క్రమశిక్షణ మరియు జీవితములో స్థిరపడటానికి ఎంచుకున్న గోల్ను వారి అభిప్రాయాలను మనసులో కల్మషం లేకుండా తెలియజేసినందుకు వారిని అభినందిస్తున్నానని, విద్యార్థినిలకు అవసరమగు పోటీ పరీక్షల పుస్తకాలు, ఇతర వనరులు సమకూరుస్తానని, కళాశాలలో టెట్, డీఎస్సీ కోచింగ్ ఇప్పించడానికి ఏర్పాట్లు చేస్తామని అన్నారు. విద్యార్థినిలు మాత్రం సమయానుకూలంగా చదువుకొని పరీక్షలు బాగా రాసి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి మీ మీద నమ్మకం పెట్టుకున్న మీ తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, మీ గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని వచ్చినప్పుడే మీరు చదివిన చదువుకు సార్థకత చేకూరుతుందని అన్నారు. బీఈడీ కళాశాలకు సేవా దృక్పథంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఐటిసి పేపర్ బోర్డు వారికి ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీరా నాయక్, డిఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, ఐ టి సి పేపర్ బోర్డ్ ఉన్నతాధికారి చంగల్ రావు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.





### దివ్యాంగుల ఆత్మవిశ్వాసమే

## అసలైన విజయం



**నెక్కొండ(ప్రజాదర్బార్)03డిసెంబర్:**

మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ వేముల రాజ్ కుమార్, మండల అభివృద్ధి అధికారి యాసం లావణ్య హాజరై పిల్లలకు బహుమతులు అందించారు. తల్లిదండ్రులు దివ్యాంగ పిల్లలను చూసి బాధపడకూడదని, వారిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తే సాధారణ పిల్లలలాగే విజయాలు సాధిస్తారని వారు భరోసా ఇచ్చారు. పిల్లలను క్రమం తప్పకుండా భవిత కేంద్రానికి పంపాలని, వారి అవసరాలు తీర్చేందుకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అధికారులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### గుత్తేదారు నిర్లక్ష్యం..

## రహదారి చిద్రం



**నెక్కొండ(ప్రజాదర్బార్)03డిసెంబర్:**

నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారిలోని పెట్రోల్ బంకుల వద్ద విద్యుత్ గుత్తేదారు (కాంట్రాక్టర్) సిబ్బంది నిర్లక్ష్యం వాహనదారులకు శాపంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా రహదారిపై నుంచే స్తంభాలను లాగడంతో రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతలమయమైంది. దీంతో విపరీతమైన దుమ్ము లేవడమే కాకుండా, ప్రమాదాలు జరిగే ఆస్కారం ఏర్పడింది. రహదారి పాడైపోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని, ప్రజాధనాన్ని వృధా చేస్తున్న గుత్తేదారుపై చర్యలు తీసుకొని, వెంటనే రహదారికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## కారు ఎక్కిన కమల దళపతి



**నెక్కొండ(ప్రజాదర్బార్)03డిసెంబర్:**

మండలంలో రాజకీయ సమీకరణాలు మారాయి. భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షులు శ్రీరంగం శ్రీనివాస్ ఆ పార్టీకి రాజీనామా చేసి, భారత్ రాష్ట్ర సమితిలో చేరారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి సహా పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ ప్రారంభం



**నెక్కొండ(ప్రజాదర్బార్)03డిసెంబర్:**

మండలంలోని 39 గ్రామ పంచాయతీలకు సంబంధించి 14 సెక్టార్లలో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి యాసం లావణ్య మాట్లాడుతూ.. అభ్యర్థులు నామినేషన్ పత్రాలను సమర్పించే ముందే ఒకటిరెండు సార్లు క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ఒక్కసారి సమర్పించిన తర్వాత ఎలాంటి మార్పులకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. సందేహాలు ఉంటే నివృత్తి చేసుకున్న తర్వాతే పత్రాలు దాఖలు చేయాలని, అధికారులకు సహకరించాలని కోరారు.

## ఎముకల రక్షణకు పౌష్టికాహారం

**నర్సంపేట(ప్రజాదర్బార్)03డిసెంబర్:**

పట్టణంలో ని గ్రీన్ స్టార్ వైద్యశాలలో దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని ఉచిత ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించారు. వైద్యులు లెక్కల విద్యాసాగర్ రెడ్డి దివ్యాంగులకు మందులు పంపిణీ చేసి మాట్లాడారు. 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఎముకల దృఢత్వం కోసం కాల్షియం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పాలు, పండ్లు, గుడ్లు, చేపలు, నువ్వులు వంటి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఎముకల సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు ఏ.రవి, బి.నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం




**మంగపేట, డిసెంబర్ 03(ప్రజాదర్బార్):**
డిసెంబర్ 3 2025 ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మంగపేట మండల విద్యా వనరుల కేంద్రం నందు విద్యార్థులకు రన్నింగ్ పోటీలు మ్యూజికల్ చైర్ త్రో బాల్ తదితర గేమ్స్ నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిని మేనక మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికి తప్ప మనసుకు కాదని విద్యార్థులంతా బాగా చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. జడ్పీ హైస్కూల్ నుండి తెలంగాణ సెంటర్ వరకు విద్య మంగపేట హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి బానోతు కళ్యాణి ఎమ్మార్సీ సిబ్బంది శ్రీధర్ బాలకృష్ణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని

## పెంపొందిస్తాయి

కలెక్టర్



**నల్లగొండ డిసెంబర్ 03 (ప్రజాదర్బార్)**
దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన దివ్యంగ క్రీడల పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా పోటీలలో దివ్యాంగులు క్రీడా స్ఫూర్తితో ఆడారని కలెక్టర్ అన్నారు. క్రీడల ద్వారా మానసిక, శారీరక సామర్థ్యాలు పెంపొందించుకోవడం తో పాటు, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. సమాజం లోని అందరితో పాటు, దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని , ఇందుకుగాను విద్య, వైద్యం, ఉపాధి, నైపుణ్య అభివృద్ధి వంటి రంగాలలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడానికి రెవిన్యూ డివిజన్లు, మండలా లలో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ ప్రత్యేక ప్రజావాణిలో దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి. రమేష్,జిల్లా సంక్షేమ సంక్షేమ అధికారి కృష్ణవేణి,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి .డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిఇఓ బిక్షపతి, జిల్లా క్రీడలు, యువజన సేవల అధికారి అక్బర్ అలీ,సి డి పి ఓ హరిత ఉన్నారు.

### దివ్యాంగులకు అండగా

## ఎన్నో చట్టాలు

సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు



**మెట్పల్లి టౌన్ డిసెంబర్ 03 (ప్రజా దర్బార్)**
దివ్యాంగులకు అండగా ఎన్నో చట్టాలు ఉన్నాయని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసేస్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులకు ప్రభుత్వ పరంగా అనేక సంక్షేమ పథకాలే కాకుండా, న్యాయపరంగా కూడా అనేక చట్టాలు అండగా ఉన్నాయని అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో కూడా వికలాంగులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, లోక్ అదాలత్ మెంబెర్స్ వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, వికలాంగుల సంఘం ప్రతినిధులు గుమ్మడి లక్ష్మి నర్సయ్య గౌడ్, జంబుక రాజయ్య, ఎర్రం నర్సయ్య, గొండ రాజేశ్వర్ మరియు బార్ సభ్యులు పాల్గొన్నారు.

### మోమినాపూర్

## సర్పంచ్‌గా గూళ్ల శ్రీదేవి

**నారాయణపేట జిల్లా మద్దూర్ కొత్తపల్లి మండలం డిసెంబర్ 3 (ప్రజా దర్బార్) మద్దూరు:**
కొత్తపల్లి: మోమినాపూర్ సర్పంచ్ గా గూళ్ల శ్రీదేవి గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
మొదటి విడత ఎన్నికల బుధవారం విత్ డ్రా చివరి రోజు కావడంతో గ్రామంలో అన్ని పార్టీల నాయకులు ఇక గ్రీవం తీర్మానంతో ఒకే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో మోమినాపూర్ గూళ్ల శ్రీదేవి ఎన్నిక లాంచనమైంది గ్రామ అభివృద్ధికి ఐక్యమత్యంతో కలిసి నడవాలని సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు ఇక కొత్తపల్లి మండలం నిర్జింత గ్రామ సర్పంచ్ గా రజిత కు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### పంచాయతీ ఎన్నికలు

## పారదర్శకంగా నిర్వహించాలి

**తాండూర్ డిసెంబర్ 3( ప్రజా దర్బార్)**
గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఎన్నికల పరిశీలకులు షేక్ హాష్మీన్ భాష అధికారులకు సూచించారు. బుదవారం తాండూర్ మండలంలోని గౌతాపూర్, బెల్కటూర్ క్లస్టర్ లలో నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, హర్ష్ చౌదరి లతో కలిసి వికారాబాద్ జిల్లా ఎన్నికల పరిశీలకులు షేక్ హాష్మీన్ భాష పరిశీలించారు. గౌతాపూర్ క్లస్టర్ లో గౌతాపూర్ , చెన్నగేష్ పూర్,ఎల్మెకన్న గ్రామ పంచాయతీలు, బెల్కటూర్ క్లస్టర్ లో బెల్కటూర్, చంద్రవంక, చిట్టి ఘణపూర్ గ్రామపంచాయతీలకు సంబంధించిన నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారులు పరిశీలకుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా అధికారులతో రిటర్నింగ్ అధికారుల ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్ల పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని ఆమె సూచించారు. గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుడు ఒకటే నామినేషన్ వచ్చినప్పటికీ ఏకగ్రీవం అని ప్రకటించకుండా నిబంధనలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు మెదలుకోవాలని ఆమె సూచించారు. నామినేషన్ల ప్రక్రియ పరిశీలనలో ఎంపిడిఓ విశ్వ ప్రసాద్, తహసిల్దార్ తారా సింగ్, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



### పంచాయతీ ఎన్నికల

## నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్**
**ఐ. రాణి కుముదిని**

**పంచాయతీ ఎన్నికల నిర్వహణపై**
**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా**
**సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్**




**పెద్దపల్లి,డిసెంబర్ 03(ప్రజాదర్బార్):**
పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,డిసిపి రాం రెడ్డి,ఎన్నికల సాధారణ పరిశీలకులు నరసింహారెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు. నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపు,బ్యాలెట్ పేపర్ల పై ముద్రణ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ టేకింగ్ తీసుకోవాలని, సర్పంచ్ పదవుల వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.ఓటర్ స్లిప్పుల పంపిణీకి షెడ్యూలు తయారు చేయాలని,ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ,పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు ఉన్నాయని,నామినేషన్లు ప్రక్రియ సజావుగా జరుగుతుందని నిబంధనల ప్రకారం స్క్రూటిని ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో మొదటి రెండు విడుదలలో ఎక్కడ కూడా సింగిల్ నామినేషన్ మాత్రమే దాఖలైన స్థానాలు లేవని కలెక్టర్ తెలిపారు.బ్యాలెట్ బాక్సులు,బ్యాలెట్ పత్రాలు అవసరమైన మీద అందుబాటులో ఉన్నాయని తెలిపారు.డిసెంబర్ 6న పోలింగ్ సిబ్బంది శిక్షణ,పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు.రామగుండం నుంచి పాల్గొన్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా మాట్లాడుతూ,క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని అన్నారు.జిల్లాలో 4 అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని అన్నారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ నరేందర్,జిల్లా నోడల్ అధికారులు,ఎన్నికల విభాగం,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం డిసెంబర్ 3/ ప్రజా దర్బార్:**
కొత్తగూడెం ఏరియా మరియు కార్పొరేట్ సంయుక్త నిర్వహణలో దివ్యాంగులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్‌సీఓఏ క్లబ్ నందు డిసెంబర్ 3, బుధవారం ఉదయం 11:00 గంటలకు కొత్తగూడెం ఏరియా మరియు కార్పొరేట్ సంయుక్త ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం ఆటల మరియు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు , విశిష్ట అతిథిగా జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ %ం% సీఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్ , మరియు అతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధుర వాణి హాజరై కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంస్థ చైర్మన్ %ం% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సింగరేణి సంస్థ ప్రతి సంవత్సరం ఈ వేడుకల కోసం ప్రత్యేకంగా బడ్జెట్‌ను కేటాయిస్తోందని పేర్కొన్నారు. "సురక్షితమైన సమగ్రమైన సమాజంలో దివ్యాంగులను భాగస్వామ్యం చేయటం" అనే నినాదంతో ఈ వేడుకలను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. వారి హక్కుల గురించి అవగాహన కల్పించడం, సమాజంలో వారిని భాగస్వామ్యం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. దివ్యాంగులకు సేవ చేయడం దేవునికి సేవ చేసినట్లేనని, వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని కోరారు. మంచిగా ఉన్న పిల్లల పెంపకమే కష్టంగా మారిన నేటి రోజుల్లో, దివ్యాంగులైన పిల్లల కోసం ఎంతో ఓపికతో, సేవా దృక్పథంతో పాల్వంచలో శాంతి వెల్ఫేర్ స్కూల్ (డెఫ్ %ం% డమ్) మరియు గౌతమి దివ్యాంగుల స్కూల్ నిర్వహిస్తున్న వారిని జనరల్ మేనేజర్ గారు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం, దివ్యాంగులకు నిర్వహించిన ఆటల పోటీలు మరియు సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన వారికి అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాకు చెందిన గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్, ఏజీఎం(పర్సనల్) జీవీ మోహన్ రావు, డీజీఎం(పర్సనల్) బి. శివ కేశవ రావు, డీవై పీఎంలు జి. హరీష్, కే. సునీల్ కుమార్, శాంతి వెల్ఫేర్ ప్రిన్సిపల్ డాఎం క్రిసోలైట్, గౌతమి దివ్యాంగుల స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి, ఉపాధ్యాయులు, సుమారు 40 మంది దివ్యాంగులు, సేవా కో-ఆర్డినేటర్లు, సెక్రెటరీలు, మరియు ఇతర సింగరేణి సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం చేసిన వాక్యాలు వెంటనే వెనక్కి తీసుకోవాలి

**బిజెపి మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి**

**నంగునూరు డిసెంబర్ 03 ప్రజా దర్బార్**
నేను హిందువును , ఒకప్పుడు ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా పనిచేశానని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా హిందు దేవతల, దేవుళ్ళ పై చేసిన సీఎం వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ నంగునూర్ మండల శాఖ పక్షాన మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. నిన్న జరిగిన టివిసిసి కార్యవర్గ సమావేశంలో మూడు కోట్ల హిందు దేవతలు ఉన్నారని , ఒక్కొక్కరూ ఒక్కో ఒక్కో దేవుడిని నమ్ముతారని,ఇంతమంది దేవుళ్లు ఉన్నారా? అంటూ పెళ్లి అయిన వారికి ఒక దేవుడు కానీ వారికి ఒక దేవుడా ?అంటూ సీఎం వ్యాక్యనించడాన్ని ఖండిస్తున్నాము. ఇది ముమ్మాటికీ ఎంఐఎం పార్టీకి వత్తాసు పలుకడమే, కాంగ్రెస్ పార్టీ అంటేనే ముస్లిం పార్టీ అనడానికి ఇదే నిదర్శనం. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీజేపీ నిరసన కార్యక్రమంలో భాగంగా వినతిపత్రాన్ని అందిస్తున్నాము వెంటనే సీఎం తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఇందులో సీనియర్ నాయకుడు రాజినికర్ రెడ్డి, సతీష్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్, రాజినికర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, భూపాల్ రెడ్డి,యాదయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## వీల్ చెయిర్ అందజేత



**చిట్యాల డిసెంబర్ 03 (ప్రజాదర్బార్)**
అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేనిగూడెం గ్రామంలో ప్రాజెక్ట్ భరత్ ఆధ్వర్యంలో వృద్ధ దివ్యాంగులకు అవసరమైన సాయం అందించాలనే లక్ష్యంతో ఒక వృద్ధ దివ్యాంగులకు నూతన వీల్‌చెయిర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామినేని ఆసుపత్రి డిపార్ట్మెంట్ హెడ్ డా. మారుతి శర్మ పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులు సమాజంలో గౌరవంగా జీవించే పూర్తి హక్కు కలిగిన వారని వారికి అవసరమైన సదుపాయాలు, ప్రోత్సాహం అందించేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా. అశోక్ దేవ్, డా. ప్రజ్ఞా, వంగూరి శేఖర్, ప్రాజెక్టు భరత్, సభ్యుడు కన్నెబోయిన శ్రీధర్, సూర్యకుమార్, నత్తి శ్రీకాంత్, సంపత్ పాల్గొన్నారు.

### నకిలీ ఖాతాలు

## తయారు చేస్తున్న వ్యక్తుల అరెస్ట్




**తల్లాడ డిసెంబర్ 3 ప్రజా దర్బార్ ప్రతినిధి ఐ కుటుంబరావు**
సత్తుపల్లి ఏసిపి వసుంధర యాదవ్ ఆదేశాల మేరకు పత్తి కొనుగోలు కాటాలలో నకిలీ ఫోర్జరీ చేసిన చిప్ లను పెట్టి రైతులను మోసం చేస్తున్న అటువంటి కాటాలను తయారు చేస్తున్న ఆర్గనైజర్ అయిన హైదరబాద్ కు చెందిన ఓగిలి శెట్టి శంకర్ మరియు జంపాల కోటేశ్వరరావు లను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ కు తరలించనైనది రాష్ట్రస్థాయిలో అనేకమందికి నకిలీ కటాలను సరఫరా చేస్తున్న వ్యక్తులను తల్లాడ పోలీస్ వారు అరెస్టు చేయడం జరిగింది వారి వద్ద నుండి 5 మదర్ బోర్డులు(%ూజదీ) 4 ఎష్ట్రఱజూ% లు రెండు కాంటాలు ఇతర ఎక్విప్మెంట్లు సీజ్ చేయడం జరిగింది. దీనిద్వారా కొత్తగా ఫోర్జరీ చేయబడ్డ నకిలీ కాటా లు మార్కెట్లోకి రావడానికి అవకాశం లేకుండా కట్టడి చేయడం జరిగింది.

### ఘనంగా ప్రపంచ

## దివ్యాంగుల దినోత్సవం



**చిట్యాల డిసెంబర్ 03 (ప్రజాదర్బార్)**
ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని చిట్యాల భవిత సెంటర్ లో ఎంఈఓ సైదానాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో ఎస్పీ విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు నాకు తెలిసిన స్వచ్ఛంద సంస్థల ద్వారా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం క్రీడలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎమ్మార్వో విజయ, ఆర్.ఐ జానీ షరీఫ్, ఎంపీఓ కోటేష్, జడ్పీ హైస్కూల్ ఇంచార్జ్ హెచ్‌ఎం శ్రీనివాస్, ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం సత్తయ్య, ఉపాధ్యాయులు సౌమ్య,చైతన్య, ఎం.ఆర్.సి సిబ్బంది సరిత వరలక్ష్మి జాన్ ప్రవళిక జయ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు

## ఆర్థిక సాయం

**కల్వకుర్తి డిసెంబర్ 3 (ప్రజాదర్బార్)**
ఊర్కొండ మండల పరిధిలోని మాధారం గ్రామానికి చెందిన జంగాల శ్రీను, జంగాల రామలింగం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యులకు వేర్వేరుగా జరిగిన కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకుల ద్వారా ఒక్కొక్క కుటుంబానికి 5000 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, నిఖిల్ రెడ్డి యువసేన సభ్యులు తదితరులు ఉన్నారు.



## తూర్పు గూడెం ఏకగ్రీవంగా

# సర్పంచ్‌గా దాసరి ఎల్లమ్మ

**సహకరించిన కాంగ్రెస్, టిఆర్ఎస్,**
**బిజెపి నాయకులు, గ్రామస్తులకు అభినందనలు**
**గ్రామ ప్రజలకు రుణపడి ఉంటాను అని అన్నారు**



**తుంగతుర్తి (ప్రజాదర్బార్ )**
మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విశేష పరిణామం చోటుచేసుకుంది. గ్రామ ప్రజలు రాజకీయ భేదాలను పక్కనబెట్టి, గ్రామాభివృద్ధి, శాంతి, ఐక్యతను లక్ష్యంగా పెట్టుకొని దాసరి ఎల్లమ్మను సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ అభ్యర్థులుగా వివిధ పార్టీల నుంచి బరిలో నిలిచిన ఇద్దరు అభ్యర్థులు ఉపసంహరించుకోవడంతో ఎల్లమ్మ ఎన్నిక ఏకగ్రీవమైంది. గ్రామ పెద్దలు, ఇరు పార్టీ నాయకులు పాల్గొన్న సమావేశంలో ఎల్లమ్మ పేరు ఖరారు చేయటంతో గ్రామంలో సంతోష వాతావరణం నెలకొంది. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ దాసరి ఎల్లమ్మ మాట్లాడుతూ.. గ్రామం నాపై ఉంచిన నమ్మకాన్నిగౌరవంగా భావిస్తున్నానన్నారు. నా పదవి సేవ కోసం, అభివృద్ధి బాధ్యతగా చూస్తాననీ, గ్రామం అభివృద్ధికి నిబద్ధంగా పనిచేస్తాననీ తెలిపారు. అదేవిధంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ... దాసరి ఎల్లమ్మ ఏకగ్రీవ ఎన్నిక గ్రామ ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలిచిందన్నారు. గ్రామ అభివృద్ధి దిశగా ఈ నిర్ణయం మైలురాయిగా మారుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధిలో ఐకమత్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆమనగల్ మున్సిపాలిటీలో

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభిస్తున్న లబ్ధిదారులు

**ఇందిరమ్మ కమిటీ గౌసు. కుమార్ గౌడ్ ధోని**



**ఆమనగల్ ప్రతినిధి డిసెంబర్ 3 ప్రజా దర్బార్**
ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనటువంటి లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులు లబ్ధిదారులు రహీం హుస్సేన్. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండీ గౌస్ కాంగ్రెస్ నాయకులు ధోని కుమార్ గౌడ్ ఇందిరమ్మ ఇండ్లు శంకుస్థాపన చేశారు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణము త్వరగా పూర్తి చేయాలని చేసిన వెంబడి వారికి బిల్లులు చెల్లించడం జరుగుతున్నదని కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తెలియజేస్తున్నారు.

## మాడుగుల మండలంలో

## నిరాడంబరంగా నామినేషన్లు దాఖలు

**మాడ్గుల డిసెంబర్ 2 (ప్రజాదర్బార్)**
గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబర్ల ఎన్నిక కోసం బుధవారం నుంచి మాడ్గుల మండలం లో 11నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా మొదటిరోజు హంగు ఆర్భాటం లేకుండా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన వారు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. శుక్రవారం నాడు హంగు ఆర్భాటాలతో నామినేషన్లు దాఖలు చేసేందుకు పలు పార్టీల నాయకులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.





## డయల్ యువర్ డి ఎంకు

# విశేష స్పందన

**డి ఎం రవి చందర్**

**ములుగు, డిసెంబర్ 03 (ప్రజాదర్బార్):**
డయల్ యువర్ డి.ఎం కు విశేష స్పందన లభించిందని డి ఎం రవి చందర్ తెలిపారు. బుధవారం జరిగిన డయల్ యువర్ డి ఎం కార్యక్రమానికి మొత్తం పదిమంది కాల్ చేయగా అందులో ఎక్కువ మంది పొట్లాపూర్ కు ఇంకొక ట్రిప్పు పెంచగలరని అడగడం జరిగిందనీ, గట్టమ్మ పాయింట్ వద్ద బస్సు ఆపడం లేదని, బస్సులను సమయానికి నడిచేలా చూడాలని కోరారని అన్నారు. దీనికి డి.ఎం స్పందిస్తూ అతి త్వరలో ఈ సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డ.ఎం రవిచందర్ పాటు అసిస్టెంట్ మేనేజర్ భవాని, కస్టమర్ రిలేషన్ కోఆర్డినేటర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.



# వైరాలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ**

**వైరా//డిసెంబర్ 3: ప్రజా దర్బార్**
స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో దివ్యాంగ బాల బాలికల తల్లిదండ్రులకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూతకాని స్వప్న అధ్యక్షత వహించారు. జిల్లా సమగ్ర శిక్ష సి.యం.ఓ. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా సమగ్ర శిక్ష సి.ఎం.ఓ. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగులకు అందిస్తున్న సహాయ సహకారాలను వివరించారు. మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సాధారణ విద్య, సహిత విద్య, ప్రత్యేక విద్య ల ఆవశ్యకత ను వివరించారు. అనంతరం దివ్యాంగ బాల బాలికలకు ఉపకరణాల పంపిణీ జరిగింది. వీల్ చైర్లు, రొలేటర్లు, వినికిడి యంత్రాలు గుర్తించబడిన పిల్లలకు ఉచితంగా అందించటం జరిగింది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం జరిగింది. మండలం లోని దివ్యాంగ బాలికలకు డాక్టర్



శ్వేత సహాయ సహకారాలతో శానిటరీ నాప్కిన్స్ అందించటం జరిగింది. జి.హెచ్.ఎస్. వైరా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.మాధవ రావు, హైస్కూల్ హెచ్.ఎమ్. మల్లీశ్వరి, ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రావణి, తాళ్లూరి రవికుమార్, వల్లంకొండ అజిత, ఫిజియో థెరపిస్ట్ జి. వసంత, ఉపాధ్యాయ బృందం, యం.ఆర్.సి. సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టంతో కాకుండా

# ఇష్టంతో చదవాలి

**డీఈఓ రమేష్ కుమార్**



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 (ప్రజా దర్బార్)**
బుధవారం అచ్చంపేట నియోజక వర్గం లింగాల మండలంలోని దత్తారం కోమటికుంట, అసులకుంట, అంబటిపల్లి, షాహీన్పేట, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, లింగాల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, పాఠశాలలను డిఈవో రమేష్ కుమార్ తనిఖీ చేశారు. ఉన్నత పాఠశాలలను సందర్శించి సబ్జెక్టులలో గల సిలబస్ పూర్తిగా అయ్యాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మధ్యాహ్న భోజనం వివరాలపై అడిగి తెలుసుకొని విద్యార్థులకు అందించే ఆహార పదార్దాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మకమైన విద్య బోధన అందించడంతో పాటు సమయానికి నాణ్యమైన ఆహార పదార్థాలనుఅందించాలన్నారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల తరగతి గదులు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి, పిల్లలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని, పరీక్షలు సమయం సమీపిస్తున్న తరుణంలో ఉత్తీర్ణత శాతం మెరుగు పర్చుటకు ప్రత్యేక క్లాసులను నిర్వహించి, విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంచుటకుఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వారి అభ్యున్నతికి పాటుపడాలని ఉపాధ్యాయులను డిఇఓ ఆదేశించారు.

పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. కేజీబీవీ విద్యార్థుల ఇంటర్, పదో తరగతి సబ్జెక్టుల్లో సామర్థ్యాలను పరిశీలించి సలహాలు సూచనలుఅందజేశారు.

మార్చి 16 నుంచి 10వ తరగతి పరీక్షలు ఉన్నందున, మెరుగైన ఫలితాలు సాధించేందుకు సబ్జెక్టుఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేయాలని డిఇఓ సూచించారు. విద్యార్థులను సన్నద్ధం చేయాలని, ప్రతి పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని డిఇఓ సూచించారు. విద్యార్థులను పరీక్ష కాలపరిమితిలో సమాధానాలు రాసేలా ప్రతిరోజు కొంత సమయంలో చిన్న చిన్న పరీక్షలు నిర్వహించి సన్నద్ధం చేయాలని ఆయన ఆదేశించారు.

10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం అవసరమైన అన్ని పాఠ్యాంశాలు బోధించే ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించాలని, ప్రతి రోజూ ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులునిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలిక విద్యాభివృద్ధి అధికారిని శోభారాణి, లింగాల మండల విద్యాధికారి బషీర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు సర్పంచుల ఏకగ్రీవం

**దండేపల్లి, డిసెంబర్ 3(ప్రజా దర్బార్) :**
దండేపల్లి మండలం లో మూడు గ్రామాల సర్పంచులు ఏకగ్రీవం అయ్యాయి. కొత్త మామిడిపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కస్తూరి చిన్న పోషం ఏక గ్రీవం కాగా, కొండాపూర్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి ఇప్ప రవళి గ్రామాభివృద్ధికి రూ.16 లక్షలు ఇవ్వడంతో అక్కడ ఏక గ్రీవం అయింది.

కాగా గతంలో భర్త ఇప్ప సురేందర్ ఎంపీటీసిగా పని చేయగా ఇప్పుడు భార్య సర్పంచ్ గా ఎన్నికైంది. ముత్యంపేట సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కుడిమెత తిరుపతి ఎకగ్రీవం అయ్యారు.





ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ తమ గ్రామాల అభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.

# బోనకల్ కాంగ్రెస్‌లో భారీ చేరిక

**సొంతగూటికి "మాజీ సొసైటీ అధ్యక్షుడు"**
**గతంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం**



**బోనకల్ డిసెంబర్ 03 ప్రజా దర్బార్**
బోనకల్ మండల కేంద్రమైన బోనకల్ గ్రామానికి చెందిన యార్లగడ్డ చిన్న నరసింహ గౌడ్ కాంగ్రెస్ కండువాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క సమక్షంలో బోనకల్ మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సొంత గూటికి చేరారు. గతంలో సుదీర్ఘకాలం కాంగ్రెస్ లో పనిచేసిన యార్లగడ్డ చిన్న నరసింహ పార్టీలో చురుకుగా పాల్గొంటూ భట్టి విక్రమార్కకు బోనకల్‌లో ప్రధాన అనుచరులుగా ఉన్నారు . గతంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. అదేవిధంగా గ్రామ సొసైటీ అధ్యక్షులుగా కూడా పనిచేశారు. కానీ కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో సొంత గూటిని వదిలిన యార్లగడ్డ చిన్న నరసింహ తిరిగి మరల కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, గాలి దుర్గారావు, పాసంగులపాటి కోటేశ్వరరావు, చావా వెంకటేశ్వర రావు, పోటు వెంకటేశ్వర్లు, యార్లగడ్డ కృష్ణయ్య, మోర్ల మహేశ్వర రావు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లు చెల్లింపు డిజిటల్ బాటలో సులభం

**హన్మకొండ, (ప్రజాదర్బార్) 03డిసెంబర్:**
నక్కలగుట్టలోని విద్యుత్ బిల్లుల చెల్లింపు కార్యాలయంలో టిజిఎన్పీడీసీఎల్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కర్నాటి వరుణ్ రెడ్డి బుధవారం నాడు ఆన్‌లైన్ పేమెంట్ సిస్టమ్ (కియోస్క్)ను ప్రారంభించారు. యూనియన్ బ్యాంకు సహకారంతో పైలెట్ ప్రాజెక్ట్‌గా మొదలుపెట్టిన ఈ అధునాతన సాంకేతికత ద్వారా విద్యుత్ వినియోగదారులు క్యూలలో నిలబడకుండా, వేగంగా, పారదర్శకంగా తమ బిల్లులు చెల్లించుకోవచ్చని వరుణ్ రెడ్డి తెలిపారు. బిల్లుపై ఉన్న యూనిక్ సర్వీస్ నంబర్‌ను కియోస్క్‌లో నమోదు చేయగానే వివరాలు కనిపిస్తాయని, పేమెంట్ ఆప్షన్‌కు వెళ్లినప్పుడు వచ్చే క్యూఆర్ కోడ్ను మొబైల్‌లోని యూపీఐ యాప్ ద్వారా స్కాన్ చేసి సులభంగా చెల్లించవచ్చని ఆయన వివరించారు. ఈ డిజిటల్ యుగంలో నగదు, చిల్లర సమస్యలు, కౌంటర్ రద్దీ లేకుండా ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ చెల్లింపులు చేయాలని ఆయన కోరారు. త్వరలో మరిన్ని ఈఆర్వో కేంద్రాల్లో ఈ సదుపాయం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సంచాలకులు వి. తిరుపతి రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, యూనియన్ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.



## సర్పంచ్ పోటీలో బి ఆర్ ఎస్ అభ్యర్థిగా

# లకావత్ రవికుమార్



**మరిపెడ ప్రజా దర్బార్ డిసెంబర్ 03 :-**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామం లో బుధవారం ఉదయం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఇంటి ఆవరణలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ మాజీ సర్పంచి నూకల కిషన్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు యామని రామ్మూర్తి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు సమావేశమై గ్రామానికి చెందిన లకావత్ రవి కుమార్ అరుణ కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారిని సర్పంచ్ అభ్యర్థి గా గ్రామ నాయకులు పోటీలో నిలబెట్టుటకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ రవి అరుణ గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌తో పాటు గ్రామ ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు లక్షల యాభై వేల రూపాయల

## ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, డిసెంబర్ 3, (ప్రజాదర్బార్):**
ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరం బండ కు చెందిన సుశీల్ కుమార్ శర్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ఓసి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసిని ఎమ్మెల్యే జిఎంఆర్ బుధవారం పటాన్ చెరులోని తన కార్యాలయంలో సుశీల శర్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు పాండు తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత జిపి ఎన్నికల నిర్వహణ

## సిబ్బందికి రాండిమేషన్ కార్యక్రమం




**భూపాలపల్లి ప్రజాదర్భర్ ప్రతినిధి డిసెంబరు 3.**
రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ టి పోల్ పోర్టల్ ద్వారా పిఓ, ఓపిఓలకు రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి డివిజన్ పరిధిలోని గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాలకు చెందిన 82 గ్రామ పంచాయతీలు, 712 వార్డుల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలకు ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా విధులు కేటాయించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సంగం నియమావళిని పరిగణనలోకి తీసుకొని పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేపట్టామని పరిశీలకులు వివరించారు. పిఓలు 855 మంది, ఓపిఓలు 1084 మంది మొత్తం 1939 మంది సిబ్బందిని రాండమైజేషన్ ద్వారా పోలింగ్ విధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీఓ శ్రీలత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన

# అమరుడు శ్రీకాంతాచారి

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య**



**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**
తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతా చారి అజరామరం అన్నారు.. సూర్య చంద్రులు ఉన్నంత వరకు శ్రీకాంతాచారి త్యాగం గుర్తు ఉంటుందని అన్నారు.. వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి లో శ్రీకాంతాచారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన బి ఆర్ఎస్ శ్రేణులు.. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ గుండగాని కవిత... రాములు గౌడ్ జిల్లా నాయకులు గుండగాని దుర్గయ్య. గుండగాని వీరయ్య. పోలేపాక సోమయ్య. కట్ల చెంద్రయ్య. పోలేపాక పరమేష్. గుండాగానీ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# తప్పని త్రిముఖ పోటీ



**బూర్గంపాడు ప్రజాదర్బార్ డిసెంబర్ 03**

నాగినేని ప్రోలు గ్రామపంచాయతీలో నామినేషన్ల ఉపసంహరణ గడువు నేటితో ముగియడంతో సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేసిన పూజారి రజిత ,బానోత్ సరోజ, బానోత్ రాజీ లు పోటీలో ఉంటున్నారని తేలడంతో ఇక త్రిముఖ పోటీ తప్పదని తేలిపోయింది. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా పూజారి రజితను ఆ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడికృష్ణారెడ్డి ఇటీవల ప్రకటించడంతో ఇప్పటికే గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బానోత్ సరోజ గతంలో ఒకసారి సర్పంచ్ గా పనిచేసిన అనుభవంతో ప్రచారం మమ్మరం చేశారు. బూసి రెడ్డి శంకర్ రెడ్డి అభ్యర్థిగా బరిలోకి దిగిన బానోత్ రాజి కూడా ప్రచారం ప్రారంభించారు. ఈనెల 11వ తేదీ నిర్వహించనున్న ఎన్నికలలో గ్రామ ఓటర్లు నిర్ణయించనున్నారు.

### స్థానిక ఎన్నికల సందర్భంగా

# 3 రోజులు సెలవులు ప్రకటించాలి

**టీఎస్ టీసీఈఎ రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్**

**హైదరాబాద్, డిసెంబర్ 03 (ప్రజా దర్బార్) :**

రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో సెలవు ఇవ్వాలని జే.ఎన్.టీ.యూ.హెచ్ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్, తెలంగాణ సీఈఓ లకు వినతి పత్రం అందజేసినట్లు తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీఎస్ టీసీఈఎ) అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల రోజున ఆయా యూనివర్సిటీలో



జేఎన్టియూహెచ్, ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని కళాశాలలకు, అటానమస్ కళాశాలలు పరీక్షలు నిర్వహిస్తున్నారని, కావున ఆయా యూనివర్సిటీలో పరీక్షల తేదీలను పోస్ట్ ఫోన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ అధికారులను కోరారు. ఎందుకంటే గ్రామీణ ప్రాంతంలో ఉండే యువత, ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఓటు వేయడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. అలాంటి పరిస్థితిలో ఓటు ఎలా వేస్తారని, ప్రశ్నించారు. ఒకసారి ఆలోచన చేసుకోవాలసిన అవసరం ఉందన్నారు. ఎన్నికల రోజున పరీక్షలు పెడితే ఎలా ఓటు వేస్తారని అన్నారు. ఎలా పరీక్షలు రాస్తారో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీ అధికారులు ఆలోచించి డిసెంబర్ 11 ,14, 17 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా హైదరాబాద్, రంగారెడ్డి రీజియన్ లో సెలవు దినాలుగా ప్రకటించాలని కోరారు. హైదరాబాద్, రంగారెడ్డి రీజియన్ లో పలు ఉన్నత విద్యా సంస్థలు ఉండడం వల్ల ఈ విద్యాసంస్థల్లో గ్రామీణ ప్రాంతాలలోని యువత విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఉద్యోగాలు చేస్తున్న వాళ్ళు ఓటు వేసే అవసరం ఉంటుంది కాబట్టి వారికి సెలవు దినాలను ప్రకటించాలని కోరారు.

### పంచాయతీ ఎన్నికల నిర్వహణకు

# కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని**

**డిసెంబర్ 03 (ప్రజా దర్బార్) :**

హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా ఎన్నికల వ్యయ, సాధారణ పరిశీలకులు పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లాల కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్, వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ కుముదిని మాట్లాడుతూలి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు.

## ఘనంగా జాతీయ దివాంగుల దినోత్సవం

**కోదాడ,డిసెంబర్03(ప్రజాదర్బార్):**

జాతీయ దివంగుల దినోత్సవం సందర్భంగా భవిత సెంటర్ యొక్క విద్యార్థులకు బుధవారం అనంతగిరి మండల విద్యా వనరుల కేంద్రంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతగిరి మండల విద్యాధికారి తల్లాడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వికలాంగుల అభివృద్ధికి సర్వ శిక్ష అభియాన్ పథకంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కూడా భాగస్వాములు కావటం చాలా అభినందనీయం అని తెలిపారు. అనంతరం బహుమతులు అందజేసినారు. అనంతరం దివాంగులతో కలిసి భోజనం చేసినారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మండన్ శ్రీనివాస్,బాలరాజు,సిఆర్పిలు వెంకటరమణ,హైమావతి మరియు మండల విద్యా వనరుల కేంద్రం కార్యాలయ సిబ్బంది అనురాధ,మాధవి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### దివ్యాంగుల సాధికారతే

# లక్ష్యంగా పనిచేయాలి

**దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రధాతలు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 03(ప్రజాదర్బార్):**

దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా పనిచేయాలని, దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రధాతలని, ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులదని, వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని "సామాజిక పురోగతిని ముందుకు తీసుకు వెళ్ళడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం అనే నేపథ్యం" తో ములుగు జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారి తుల రవి అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులది అన్నారు. వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని సూచించారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో తెలియజేసిన పలు డిమాండ్లపై కలెక్టర్ స్పందించించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దివ్యాంగులు ఉపాధి హామీలో కూడా నిర్దేశించిన లక్ష్యం మేరకు పనిదినాలు పూర్తిచేయాలని, అలాగే దివ్యాంగులు దివ్యాంగుల స్వయం సహాయ సంఘాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల వడ్డీలేని ఋణాలు వస్తాయని వాటిని వినియోగించుకొని ఆర్థిక స్థిరత్వం సాధించాలని దివ్యాంగులకు సూచించారు. ములుగు జిల్లాలో దివ్యాంగుల విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక భద్రత రంగాల్లో వారికి సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తుందని, అందులో భాగంగానే దివ్యాంగుల సామర్థ్యాలు, ప్రతిభను వెలికితీసే విధంగా ఇలాంటి వేదికలను ఏర్పాటుచేయడం దివ్యాంగుల పురోభివృద్ధికి దోహదపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ, ఏ పి డి లు, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పూజరి మాణిక్యం, కనకం రాజు, సంఘం సభ్యులు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కార్యక్రమ ఇంచార్జ్ నాగేంద్ర, కొర్ర శంకర్, మహమ్మద్ మీర్జా బేగ్, ఎఫ్ ఆర్ ఓ గణేష్, డి సిపి ఓ ఓంకార్, డి సి పి యు, సి హెచ్ ఎల్, సఖి విభాగాల సిబ్బంది, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

### కలం బలానికి

# ప్రజాబలం తోడైతే సమస్యకు పరిష్కారం

**కల్లెం రవి 11వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి**

**గోవిందరావు పేట, డిసెంబర్ 03 ( ప్రజాదర్బార్):**



గోవిందరావు పేట మండలం పసర గ్రామంలోని 11వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా కల్లెం రవి బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలం బలానికి ప్రజాబలం తోడైతే పరిష్కారం కాని సమస్య అంటూ ఉండదని,అభివృద్ధి ఆగదని 11వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి కల్లెం రవి అన్నారు. బుధవారం మండలంలోని పసర గ్రామంలో రవి మీడియాతో మాట్లాడుతూ.... ప్రభుత్వంలోని అన్ని శాఖల అధికారులతో స్నేహ సంబంధం కల్గి ఉండి ,కలం బలంతో వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తను స్వతహాగా 11 వ వార్డులో ఓటు హక్కు ఉన్న వ్యక్తినని, తన వార్డులో ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నవి వాటి పరిష్కారం ఎలా అన్నది పూర్తి పరిజ్ఞానంతో ఉన్నానని తెలిపారు. ప్రభుత్వంలోని అన్ని శాఖల అధికారులతో ఉన్న స్నేహ సంబంధాలు వాటికి తోడు తన పాత్రికేయ వృత్తి తన వార్డు సమస్యల పరిష్కారానికి దోహదపడతాయన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ప్రజలు ఆలోచించి 11 వార్డులో ఉన్న వ్యక్తికి ఓటు వేస్తే ఎలా పనిచేయించుకోవచ్చు బయటవార్డులో వ్యక్తి కి ఓటు వేస్తే ప్రశ్నకు జవాబు దొరుకు తుందా లేదా అన్నది ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని నమస్కరిస్తూ కోరుతున్నానన్నారు. ఒక్కసారి తెలియక చేసిన పొరపాటు వల్ల ఐదు సంవత్సరాలు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. 11 వార్డు వ్యక్తిని, ప్రతి ఒక్కరిని నిత్యం కలుస్తూ ఉండేవాన్ని ఎవరి సమస్యనైనా ఇలా చెప్తే అలా వచ్చి పరిష్కారం చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇస్తున్నానన్నారు. తను ఇంతకు ముందు ఎలాంటి రాజకీయాలలో లేననీ, గతంలో పార్టీల పేరుతో పదవుల పేరుతో ప్రజలను పీడించి సంపాదించుకున్న వ్యక్తిని కాదనీ, ఎవరు ఏంటని ఆలోచించాలని పిలుపునిచ్చారు. పిలిస్తే పలికే అంత దూరంలో ఉంటానని తెలిపారు. సమస్య అంటే పరిష్కారమే తన ముందున్న లక్ష్యం అని అందువల్ల ప్రజలు నన్ను గెలిపించగలరని కోరుతున్నానన్నారు.

### ఎలక్షన్ కోడ్ అతిక్రమిస్తే

# చట్టరీత్యా చర్యలు

**ఎస్సై సిహెచ్. వెంకటేశ్వరరావు**

**ములుగు, డిసెంబర్ 03 (ప్రజాదర్బార్):**

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున గ్రామాలలో రాత్రి సమయంలో బహిరంగ మద్యపానం చేయడం, బెల్ట్ షాపులు నిర్వహించడం, గుడుంబా అమ్మడం చట్ట రీత్య నేరమని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సిహెచ్. వెంకటేశ్వరరావు తెలిపారు. రాత్రి సమయాలలో గ్రామాలలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీస్ అధికారులకు అందరూ సహకరించాలని అన్నారు. గ్రామాలలో బెల్ట్ షాపులు గుడుంబా అమ్మకాలను అరికట్టడం కోసం పోలీస్ సిబ్బంది టీంలు గా గ్రామాలలో సంచరించడం జరుగుతుందని,ఇప్పటివరకు 08 బెల్ట్ షాపులపై, ముగ్గురు (03) గుడుంబా నిర్వాహకులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి ఆ మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడానికి మండలంలోని వివిధ పార్టీల నాయకులు ఓటర్లు పోలీస్ శాఖకు సహకరించాలని ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు సూచించారు. సామాజిక మాధ్యమాలలో ఎటువంటి విద్వేషకరమైన రెచ్చగొట్టే వాక్యాలు చేయరాదనీ, వాటిని మరొకరికి షేర్ చేయరాదని అలా చేసినట్లయితే చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. బహిరంగగా మద్యపానం సేవించి దొరికితే ఓపెన్ డ్రింకింగ్ కేసు నమోదు చేయబడుతుందన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున రాత్రి



10 గంటల సమయం తర్వాత ఎవరు గుంపులు గుంపులుగా గ్రామాలలో సంచరించరాదనీ, ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి డీజేలు, ర్యాలీలు చేయరాదనీ,అవసరం అయితే సంబంధిత ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ పర్మిషన్ తీసుకోవాలని ఎస్సై తెలియజేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**వీణవంక మండలంలో**

హుజురాబాద్/ వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 2 (ప్రజాదర్బార్):



వీణవంక మండలం కనపర్తి గ్రామం నుండి బీజేపీ పార్టీ నుండి అల్లపు రెడ్డి పద్మ శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, అల్లపురెడ్డి సమిరెడ్డి, తో పాటు 50 మంది బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినారు. స్థానిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో వివిధ పార్టీల నుండి చేరికలు జరుగు తున్నాయి. తాజాగా వీణవంక మండలం, కనపర్తి గ్రామం మండల బిజెపి పార్టీ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీ లో చేరిన్నారు.

ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్. అనంతరం నూతనంగా పార్టీలో చేరిన వారు ప్రణవ్ నాయకత్వంలో పని చేస్తామని,స్థానిక సమస్యలపై గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి సర్పంచ్ ఎన్నికల్లో విజయ ఢంకా మోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి,వీణవంక మండలం కనపర్తి గ్రామం కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### చిన్ననాటి మిత్రులచే కొండగట్టు

# అగ్ని ప్రమాద బాధితులకు చేయూత



**జగిత్యాల, డిసెంబర్03, (ప్రజాదర్బార్)**

జగిత్యాల పట్టణము లోని చిన్న నాటి మిత్రుల ఆధ్వర్యంలో కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందించారు. ముందుగా వీరు బాధితులను పరామర్శించి వారికి అండగా ఉంటామని అభయమిచ్చి పూర్తిస్థాయిలో సర్వము కోల్పోయి నిరాశ్రయులైన 30 కుటుంబాలకు ఒక్కొక్కరికి వంట సామగ్రి , బట్టలు, ఆహార పదార్థాలు మిత్ర బృందం గ్రూప్ వారు అందజేసినారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ఇలాంటి దురదృష్టకర సంఘటన బాధాకరమైన విషయమని మాకు చేతనైన సహాయాన్ని అందజేస్తున్నామని వీరు మళ్లీ చిరు వ్యాపారాన్ని కొనసాగించుకొని వారి జీవితాలను ముందుకు సాగించుకునే ప్రక్రియ కు తోడ్పడాలని కోరుకుంటూ ప్రజలంతా ఆన్లైన్ వ్యాపారాలను ప్రోత్సహించకుండా స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలని స్థానిక అవసరాలకు స్థానిక వ్యాపారులు మాత్రమే పెద్ద మనసుతో సహకరిస్తారని కార్పొరేట్ వ్యాపార సంస్థలు లాభార్జన ధ్యేయంగా పనిచేస్తాయని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లోమంచాల కృష్ణ చకినం ప్రసాద్ రాచకొండ నరేందర్ ఏంటివిరమణ, శివ, సుదర్శన్, రాగి వెంకటేశ్వర్లు, పూటూరి లవకుమార్, సామ ప్రసాద్ బాల పెల్లి శ్రీనివాస్, నలమాసా శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్ పాంపట్టి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగ విద్యార్థులను

# ఆదరించండి

**జిల్లా విద్యాధికారి రాము**



**జగిత్యాల టౌన్, డిసెంబర్03, (ప్రజాదర్బార్)**

జగిత్యాల పట్టణంలోని భవితా కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి జిల్లా విద్యాధికారి కె రాము మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులను ఆదరించాలని వారిని దేవుడిచ్చిన ప్రసాదంగా భావించాలని భారంగా భావించకూడదని అని అన్నారు దివ్యాంగులను ప్రోత్సహించి శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడాలని వారన్నారు పిమ్మట పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు మాట్లాడుతూ దివ్యాంగులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతి విభాగాల్లో ఎదగాలని దివ్యాంగుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని దివ్యాంగులను గౌరవించి వారి అవసరాలను తీర్చి సమాన హక్కులు కల్పించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు చేయాలని వారు అన్నారు ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల లోగెలుపొందిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఐ ఆర్ ఈ పి లు రాజేందర్ రాజబాబు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు

# వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**

**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి డిసెంబర్ 3.**

పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న సివిల్ పనులు, భవిత కేంద్రాలు నిర్వహణ, మరుగుదొడ్లు, చిల్డ్రెన్ విత్ స్పెషల్ నీడ్స్ సదుపాయాలు, కేజీబీవీలు, మోడల్ పాఠశాలల అభివృద్ధి పనులు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, విద్యా, ప్రణాళిక టిజి ఈడబ్ల్యు ఐడిసి, పీఆర్ ఇంజినీరింగ్, ప్రణాళిక శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి పనుల్లో ఎటువంటి ఆలస్యం జరుగకుండా వేగంగా పూర్తి చేయాలన్నారు.

నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ముఖ్యంగా మరుగుదొడ్లు మరియు భవిత కేంద్రాల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

సివిల్ పనుల పురోగతిని రోజువారీగా మానిటర్ చేసి, పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. విద్యార్థుల కోసం మౌలిక సదుపాయాలు వారి చదువు వాతావరణాన్ని మెరుగుపరిచేలా ఉండాలని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, నిర్ణీత గడువుల్లో పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, సిపిఓ బాబురావు, టిజిఈడబ్ల్యూ ఐడిసి ఈఈ అరుణ్ కుమార్, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని
# ఆశీర్వదించిన మంత్రి సీతక్క



**గోవిందరావు పేట, డిసెంబర్ 03(ప్రజాదర్బార్):**
మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామగిరి జగదీష్ కూతురికి నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ అనిల్ యాదవ్,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు
# శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



**గోవిందరావు పేట, డిసెంబర్ 03 (ప్రజాదర్బార్):**
గోవిందరావు పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలడుగుల వెంకటకృష్ణ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క కేక్ కట్ చేపించి, వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి సీతక్క వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రసపుత్ సీతారామ్ నాయక్, మండల నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ పత్రాలు చోరీ..?

**తాళం పగలగొట్టి అపహరణ**
**పెద్దేముల్ మండలం గొట్లపల్లిలో ఘటన**

**తాండూర్ డిసెంబర్ 3( ప్రజా దర్బార్ )**
పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ పత్రాలు చోరికి గురయ్యాయి. పంచాయతీ కార్యాలయం తాళం పగలగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు పత్రాలను అపహరించుకు పోయిన సంఘటన పెద్దేముల్ మండలంలో చోటు చేసుకుంది. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గొట్లపల్లి క్లస్టర్ పరిధిలో గొట్లపల్లి, గిర్మాపూర్, జయరాంతాండా పంచాయతీలకు చెందిన నామినేషన్ లను స్వీకరించారు. సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు ఎన్నికల అధికారులు గొట్లపల్లి పంచాయతీ కార్యాలయంలోనే భద్రపరిచారు. అయితే బుధవారం ఉదయం పంచాయతీ కార్యాలయం తాళం ధ్వంసం అయినట్లు అధికారులు గుర్తించారు.కార్యాలయంలో సర్పంచ్ అభ్యర్థుల నామినేన్లు చోరీకి గురైనట్లు గుర్తించారు. తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డీఎస్పీ నర్సింగ్ యాదయ్యలు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# మోమినాపూర్ సర్పంచ్‌గా గూల్ల శ్రీదేవి

**నారాయణపేట జిల్లా మద్దూర్**
**కొత్తపల్లి మండలం డిసెంబర్ 3 (ప్రజా దర్బార్) మద్దూరు:**
కొత్తపల్లి మోమినాపూర్ సర్పంచ్‌గాగూల్ల శ్రీదేవిని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొదటి విడత ఎన్నికల బుధవారం విత్ డ్రా చివరి రోజు కావడంతో గ్రామంలో అన్ని పార్టీల నాయకులు ఇక గ్రీవం తీర్మానంతో ఒకే నామినేషన్ దాఖలు చేశారు
దీంతో మోమినాపూర్ గూల్ల శ్రీదేవి ఎన్నిక లాంచనమైంది గ్రామ అభివృద్ధికి ఐక్యమత్యంతో కలిసి నడవాలని సర్పంచ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు ఇక కొత్తపల్లి మండలం నిర్జింత గ్రామ సర్పంచ్ గా రజిత కు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ
# దివ్యాంగుల దినోత్సవం

**తుంగతుర్తి (ప్రజాదర్బార్) డిసెంబర్ 3**
ప్రపంచ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు భవిత కేంద్రం తుంగతుర్తి నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులు ఎవరు కూడా నిరుత్సాహం చెందకుండా రాణించి ప్రతిభను చాటి చూపించాలని అన్నారు అంగవైకల్యం శరీరానికి తప్ప మేధాశక్తి కాదని ఈ సందర్భంగా గుర్తు చేశారు దివ్యాంగ విద్యార్థులకు క్రీడలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుపతి, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ మధుకర్, వివిధ పాఠశాలల దివ్యాంగ ఉపాధ్యాయులు, ఐఈఆర్టి ఉపేందర్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు
# ఆన్ లైన్‌లో నమోదు చేయాలి

**అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత**



**జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 03 (ప్రజా దర్బార్)**
ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వేగవంతంగా కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తెలిపారు. బుధవారం మేడిపల్లి మండల కేంద్రంలోని కాచారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం, రంగాపూర్ గ్రామం, కోరుట్ల మండల కేంద్రంలో రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకొని కొనుగోలు చేసిన వరి ధాన్యంను వెంటదివెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని కొనుగోలు నిర్వాహకులతో పేర్కొన్నారు. ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు. రైతులు తేమ శాతంను పాటిస్తూ కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. గోనె సంచుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సెంటర్ నిర్వహకులతో సమన్వయం చేసుకోవాలని రైస్ మిల్లు యజమానులకు సూచించారు. రికార్డులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య, క్లస్టర్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు, సెంటర్ ఇంచార్జులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ హెచ్ ఐ పి పోర్టల్‌పై అవగాహన




**కొత్తగూడెం డిసెంబర్ 3/ ప్రజా దర్బార్:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో గల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో, ప్రైవేటు ఆసుపత్రులు మరియు రోగ నిర్ధారణ కేంద్రాల (డయాగ్నస్టిక్ సెంటర్లు) వైద్య సిబ్బందికి సమగ్ర ఆరోగ్య సమాచార వేదిక ( ఐ హెచ్ ఐ పి పోర్టల్ వినియోగంపై ఒక శిక్షణా కార్యక్రమం నిర్వహించ బడింది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఈ కార్య క్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లా డుతూ, ఆరోగ్య పర్యవేక్షణలో భాగంగా ఐ హెచ్ ఐ పి పోర్టల్‌లో వ్యాధి లక్షణాల నిఘా కు సంబంధించిన 22 లక్షణాల సముదాయాలు మరియు 33 వ్యాధుల వివరాలను ప్రతిరోజూ కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. సంబంధిత అన్ని ప్రైవేటు ఆరోగ్య సంస్థలు ఈ మార్గదర్శకాలను తప్పక అమలు చేయాలని ఆదేశించారు. అలాగే, క్లినికల్ సంస్థల చట్టం, పీసీపీఎన్‌డీటీ చట్టం , మరియు గర్భస్రావ చట్టం ల అమలు విధానాలపై కూడా పూర్తి వివరాలను సిబ్బందికి తెలియజేశారు. జిల్లాలో శస్త్రచికిత్సల ద్వారా ప్రసవాల (సిజేరియన్) శాతం తగ్గించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప డీఎంహెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి, కార్యక్రమ అధికారి – సమగ్ర వ్యాధి నిఘా ప్రాజెక్ట్ ఐ డి ఎస్ పి డాక్టర్ పుల్లారెడ్డి, వ్యాధి పరిశోధకుడు (ఎపిడమాలజిస్ట్) ఇమ్మాన్యుయెల్, డిప్యూటీ డేటా మేనేజర్ – శ్రీను, అదనపు మెడికల్ అధికారి ఏ ఎం ఓ కుమారస్వామి, మరియు వివిధ ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌ల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పిల్లలను ప్రోత్సహిస్తే
# వారి నైపుణ్యం వెలికి వస్తుంది

**మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్**

**కాల్వశ్రీరాంపూర్,డిసెంబర్03(ప్రజాదర్బార్):**
మండలంలోని స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం మండల ఐ ఇ ఆర్ పి సుమలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ హాజరై మాట్లాడుతూ..దివ్యాంగత్వం అనేది ఒక వరంగా భావించాలని తల్లిదండ్రులు అసహనంతో పిల్లల్ని చూడకూడదని వారిని ప్రేమ ఆప్యాయలతో చూస్తూ ప్రోత్సహించినట్లయితే వాళ్లలో ఉండేటటువంటి ప్రత్యేక నైపుణ్యాలు బయటికి వచ్చేఅవకాశాలు ఉంటాయి అన్నారు.మరో అతిథి శ్రీరాంపూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎన్.సునీత మాట్లాడుతూ..పిల్లల మనసు నొప్పించకుండా తల్లిదండ్రులుగా మన బాధ్యతను నిర్వహిస్తే పిల్లలు వారు సమగ్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు.అలాగే శ్రీరాంపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అత్తె రాజారాం మాట్లాడుతూ..ప్రపంచ ప్రఖ్యాతి చెందిన వివిధ క్రీడాకారులు రచయితలు కళాకారులు ఉదాహరణలు సుధా చంద్రన్,హెలెన్ కెల్లర్,రవీంద్ర జైన్,స్టీఫెన్ హాకింగ్ లాంటి ప్రపంచ ప్రఖ్యాతి చెందిన దివ్యాంగులను ఉదాహరిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లి ప్రపంచ విజేతలుగా ప్రశంసలు అందుకున్నారని అందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కచ్చితంగా ఉండాలని తెలిపారు.మండల ఐఆర్పి సుమలత మాట్లాడుతూ.తల్లిదండ్రులు ఓపికతో సేవలు చేస్తే పిల్లల యొక్క భవిష్యత్తుకు బాగుంటుందని,ప్రభుత్వపరంగా వచ్చే వివిధ రకాలైనటువంటి ప్రోత్సాహకాలను తెలియజేశారు.శ్రీరాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ శ్రీమతి సరోజన మాట్లాడుతూ తల్లిదండ్రులుగా జన్యు లోపం,మేనరిక సంబంధాల వలన పిల్లల్లో కొన్ని వైకల్యాలు వస్తాయని వాటిని ప్రోత్సహించకుండా ఉంటే పిల్లలు వైకల్యంతో జన్మించరని తెలియజేశారు.అనంతరం దివ్యాంగ పిల్లలకు వివిధ క్రీడలు నిర్వహించి అందరికీ అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ప్రాథమిక పాఠశాల ఎస్‌ఐ కాలనీ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె స్వప్న,మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన దివ్యాంగ పిల్లలు,వారి తల్లిదండ్రులు సిఆర్పిలు,ఎంఆర్పి సిబ్బంది పాల్గొన్నారు.




## సర్పంచ్ ఎన్నికల కోసమే
# ముఖ్యమంత్రి బహిరంగ సభ..!

**ప్రభుత్వం విపక్ష నాయకుల**
**అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం..!**
**అబద్ధాల ప్రచారంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం**
**పరిపాలన కొనసాగిస్తుంది..!**

**హుస్నాబాద్ డిసెంబర్ 3 ప్రజాదర్బార్**
అభివృద్ధి కార్యక్రమాల పేరిట హుస్నాబాద్ పట్టణానికి వస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి కేవలం సర్పంచ్ ఎన్నికల ప్రచారం కోసమే వచ్చినట్లు స్పష్టంగా కనబడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజలు నమ్మరు అని తెలుపుతున్నమని గతం లోనే మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన పట్టణం లో మరియు గ్రామాలల్లో పనుల కోసం శంకుస్థాపనలు చేసిన వాటిని ఇప్పటికి కుడా ఇంకా కొన్ని పనులు ప్రారంభం కాలేదని నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేశారు మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసిన పనులనే వాటినే తిరిగి ముఖ్య మంత్రి గారిచే శంకుస్థాపన చేయిస్తున్నారని ఇది కేవలం ప్రజలను మభ్య పెట్టడానికి కోసం బహిరంగ సభ నిర్వహించి ఉనికి చాటుకుంటున్నారు తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదు మంత్రి పొన్నం ప్రభాకర్ హంగామా ఆర్భాటాలు చేయడమే తప్ప నిజంగా హుస్నాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే తపన లేదని విమర్శించారు.పోలీసులు ముందస్తు అరెస్టు వారిలో బి ఆర్ యస్ బి జె పి మరియు ఏ బి వి పి నాయకులు బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు ఎమ్ ఏ అన్వర్ పాషా నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి మాజీ ఎమ్ పి పి ఆకుల వెంకట్ మాజీ జడ్ పి టి సి బీలు నాయక్ భూక్యా లక్ష్మణ్ నాయక్ కుడితాడి భాస్కర్ మునిముని బొల్లి శ్రీనివాస్ కాయిత రాజేందర్ రెడ్డి శివరాం మరియు బి జె పి పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తు ల శంకర్ బాబు దొడ్డి శ్రీనివాస్ మండల అధ్యక్షులు భూక్యా సంపత్ నాయక్ బొల్లి శ్రీనివాస్ వరియోగుల అనంత స్వామి వెల్ల%శీ% డి సంతోష్ రాజేంద్ర ప్రసాద్ ఏ బి వి పి నాయకులు కంసాని రాకేష్,భీమగోని చరణ్,చెన్నూరి రాజేష్, బత్తుల సంతోష్,బత్తుల రాజు ఉన్నారు.



## నకాల రాంబాబు దంపతుల
# ఆధ్వర్యంలో అన్నదానం



**పాల్వంచ డిసెంబర్ 3:ప్రజాదర్బార్**
శబరిమల యాత్ర సందర్భంగా అయ్యప్ప భక్తులకు సేవ చేయడం సనాతన సంప్రదాయం. నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచలోని అయ్యప్ప స్వామి గుడి ప్రాంగణంలో గురుస్వామి కనకాల రాంబాబు, శ్రీదేవి దంపతులు భక్తులకు ఘనంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, వారు అయ్యప్ప స్వాములకు అల్పాహారం వడ్డించి, భక్తిశ్రద్ధలతో సేవ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో సేవలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు మంజుల బాయ్, ఆమె భర్త మురళి నాయక్ పాల్గొని, గురుస్వామి కనకాల రాంబాబు, శ్రీదేవి దంపతులను పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గురుస్వామి కనకాల రాంబాబు మాట్లాడుతూ, అయ్యప్ప భక్తులకు సేవ చేసే అవకాశం దక్కడం తమకు దైవానుగ్రహంగా భావిస్తున్నామని, భక్తులు అందరూ క్షేమంగా శబరిమల యాత్ర పూర్తి చేసుకుని తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు వెల్లడించారు. ఈ సేవా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

**రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య**



**మరిపెడ ప్రజా దర్బార్ డిసెంబర్ 03:-**
మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలనిసిపిఎం రాష్ట్ర కార్యదర్శులుగా సభ్యులు జినాగయ్య పిలుపునిచ్చారు. బుధవారం మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో జరిగిన సిపిఎం విస్తృతస్థాయి సమావేశానికి జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తో కలిసి నాగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామ శాఖ కార్యదర్శి ఎస్ కె షరీఫ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుండెపూడి గ్రామంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలను ఓటు అడిగే అర్హత లేదని నాగయ్య మండిపడ్డారు. గత 30 సంవత్సరాల క్రితం గ్రామం ఎలా ఉందో ఈరోజు అలానే ఉందని, ఈ గ్రామాన్ని అనేక దఫాలుగా కాంగ్రెస్ , తెలుగుదేశం, బిఆర్ఎస్ పార్టీల సర్పంచులను గెలిపించినప్పటికీ గ్రామ అభివృద్ధి ఎక్కడి వేసిన గొంగడి అక్కడనే ఉందన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయకపోగా గ్రామంలో గత సంవత్సరం ఏకగ్రీవంగా సర్పంచిగా గెలిచిన ఆయన ఏమి అభివృద్ధి చేశారని నిలదీశారు. గత ప్రభుత్వాలలో జరిగిన అవినీతి వ్యతిరేకంగా పోరాడి జైలుకుపోయిన సంఘటనలు, అమరజీవి బయో వెంకన్న ప్రభుత్వ విధానాలపై నిరంతరం గ్రామ ప్రజలను చైతన్యం చేసేవారు అని గుర్తు చేశారు. కార్మికుల సమస్యలు, అంగన్వాడి,గీతా , గొర్రెల మేకలు, హమాలీలు, వ్యవసాయ కార్మికులు, రైతులు, విద్యార్థి, యువజన గిరిజన, మహిళా హక్కుల కోసం, కార్మిక కర్షక ఉద్యోగ సంఘాల ఐక్యత కోసం నిరంతరంగా పోరాడుతున్న పార్టీ ఏదైనా ఉందంటే ఎర్రజెండా సిపిఎం ఒకటేనని స్పష్టం చేశారు. నేడు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం నుండి పోటీ చేస్తున్న సర్పంచ్ వార్డ్ మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

## యేసుక్రీస్తు
# జన్మ పవిత్రమైనది

**టీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్**

**మంథని, డిసెంబర్ 3,(ప్రజాదర్బార్ )**
యేసుక్రీస్తు జన్మ అత్యంత పవిత్రమైనదని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు. బుధవారం మంథని మండలం సిరిపురం గ్రామ సెనగోగు ప్రార్థన మందిరంలో మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఎంఎంయూపీఎఫ్) ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సంతోషం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సహ పంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాంపెల్లి దాస్, జాన్ పాల్, ఎంఎంయుపిఎఫ్ అధ్యక్షులు కలువల సామెల్, ప్రధాన కార్యదర్శి సుందిళ్ల అబ్రహం, ఉపాధ్యక్షులు ఆరుమల్ల ఎలీషా, సహాయ కార్యదర్శి అక్కపాక జోసెఫ్, కోశాధికారి మంథని మార్కు, కార్యనిర్వాహక సభ్యులు దూడ మహేష్, అజ్మీరా దయరాజు, నిట్టూరి సత్యీర్తి, బడికెల సాత్విక్, కన్నూరి కృపావరం, వడ్ల దేవిడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39
Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com